RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM




గుంటూరు, సంపుటి : 03 సంచిక : 71 | బుధవారం 29 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 71 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 WEDNESDAY OCTOBER 2025 PAGES : 8 Rs :2-00

### మొంథా తుపాను...

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు

- ☞ దక్షిణ మధ్య, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో అశ్వినీ వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్
- ☞ తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌ల ఏర్పాటుకు ఆదేశం
- ☞ విజయవాడ, విశాఖ, గుంటూరు డివిజన్లలో సిబ్బందిని సిద్ధం చేయాలని సూచన

న్యూఢిల్లీ : 'మొంథా' తీవ్ర తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో భారత రైల్వే శాఖ అప్రమత్తమైంది. తక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేకించి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం డివిజన్ల పరిధిలో అవసరమైన యంత్రాలు, సామగ్రితో పాటు సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. తుపాను వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి నివేదిక కోరారు.తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం



కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తుపాను కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని కూడా ఆయన పేర్కొన్నారు.

### తాడేపల్లి డైరెక్షన్‌లోనే

## జోగి రమేశ్ ప్రమాణాల డ్రామా: ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

- ⦿ కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఈ నాటకాలు అంటూ కృష్ణప్రసాద్ ఫైర్
- ⦿ తాడేపల్లి డైరెక్షన్ ప్రకారమే జోగి రమేశ్ నడుచుకుంటున్నారని వ్యాఖ్యలు
- ⦿ నకిలీ మద్యం కేసులో సాక్ష్యాలతో దొరికిపోయారని స్పష్టీకరణ: ఎన్ని ప్రమాణాలు చేసినా శిక్ష తప్పదన్న ఎమ్మెల్యే

అమరావతి: వైసీపీ నేత జోగి రమేశ్ ప్రమాణాల పేరుతో కొత్త డ్రామాకు తెరలేపారని, దీని వెనుక తాడేపల్లి డైరెక్షన్ ఉందని పెడన టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే జోగి రమేశ్ ఇలాంటి నాటకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.జోగి రమేశ్ కు అసలు




ఆయన వ్యాఖ్యానించారు.నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ సాక్ష్యాధా రాలతో సహా దొరికిపోయారని కాగిత కృష్ణప్రసాద్ ఆరోపించారు. "అమాయకుల ప్రాణాలను బలిగొనేందుకు ప్రయత్నించి, ఇప్పుడు సిగ్గు లేకుండా అబద్ధాలు ఆడుతున్నారు. ఈ కేసులో ఎన్ని ప్రమాణాలు చేసినా, ఎన్ని వేషాలు వేసినా శిక్ష నుంచి తప్పించుకోలేరు" అని ఆయన హెచ్చరించారు.

వ్యక్తిత్వమే లేదని కాగిత కృష్ణప్రసాద్ ధ్వజమెత్తారు. "గతంలో చంద్రబాబు గారి ఇంటిపై దాడి చేసి దొడ్డిదారిలో మంత్రి పదవి సంపాదించుకున్న వ్యక్తి జోగి రమేశ్. పెడన ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గాన్ని ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ తెలుసు. పెనమలూరు ప్రజలు కూడా ఆయన వ్యక్తిత్వం ఏంటో చూశారు" అని

నీచ రాజకీయాల కోసం సొంత కుటుంబసభ్యులను కూడా రోడ్డుపైకి తీసుకువచ్చిన ఘనత జోగి రమేశ్ కే దక్కుతుందని కాగిత కృష్ణప్రసాద్ ఎద్దేవా చేశారు. తాడేపల్లి నుంచి వస్తున్న ఆదేశాలతోనే జోగి రమేశ్ ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని ఆయన తెలిపారు.

### తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను..

## పవన్ కల్యాణ్‌తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష

- ☞ డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచన
- ☞ ఇప్పటికే 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగినట్లు అంచనా
- ☞ రహదారులకు అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

అమరావతి :బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరంవైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. తుపాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులను, అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా వాగులు ఆకస్మికంగా పొంగిపొర్లే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొంథా తుపాను ప్రభావం, ప్రభుత్వ సన్నద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**తీరం దాటే ప్రాంతంపై ప్రత్యేక దృష్టి**

ప్రస్తుతం మొంథా తుపాను అత్యంత వేగంగా తీరానికి సమీపిస్తోందని, ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నం సహా పలు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, తుపాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు తక్షణమే మరిన్ని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యంత్రసామాగ్రి, కమ్యూనికేషన్ పరికరాలు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గడచిన అనుభవాలను, ముఖ్యంగా హుద్‌హుద్ తుపాను సృష్టించిన విధ్వంసాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి స్ఫూర్తితో కేవలం నాలుగు రోజుల్లోనే ప్రజలను గట్టెక్కించామని, అదే పట్టుదలతో ఇప్పుడు



పనిచేయాలని పిలుపునిచ్చారు.

**క్షేత్రస్థాయిలో పక్కా సమాచారం ఉండాలి**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంత విస్తీర్ణంలో నీరు నిలిచింది, ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో కచ్చితమైన అంచనాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నందున ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మిక వరద ప్రవాహం వచ్చే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతంలో అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.


**డ్రోన్లతో పర్యవేక్షణ, తక్షణ పునరుద్ధరణ**

తుపాను ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా పంట నష్టం వివరాలను రైతులు నేరుగా ప్రభుత్వానికి పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో మార్పులు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను, గాలుల కారణంగా కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, టవర్లను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపామని, 2,703 జనరేటర్లను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం పోలీస్ శాఖ 81 టవర్లతో వైర్‌లెస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తుపాను కారణంగా రోడ్లపై చెట్లు, స్తంభాలు కూలిపోయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో ఉందని మంత్రి నారా లోకేశ్ సీఎంకు తెలిపారు. రాయలసీమలో ప్రస్తుతం వర్షాలు లేనందున కృష్ణా నది ప్రవాహాలను అక్కడి చెరువులకు మళ్లించి, ఒక్క టీఎంసీ నీటిని కూడా వృథా చేయవద్దని జలవనరుల శాఖ అధికారులకు చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### మొంథా తుపాను: అప్రమత్తమైన ప్రభుత్వం..

## ఆర్టీజీఎస్ నుంచి మంత్రి లోకేశ్ సమీక్ష

- ⓿ మొంథా తుపానుపై ఆర్టీజీఎస్ నుంచి మంత్రి లోకేశ్ సమీక్ష
- ⓿ సమీక్షలో పాల్గొన్న హోంమంత్రి అనిత, ఉన్నతాధికారులు
- ⓿ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశం
- ⓿ తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు
- ⓿ సహాయక చర్యల్లో పాల్గొనాలని కూటమి శ్రేణులకు పిలుపు



అమరావతి: మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి లోకేశ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.మొంథా తీవ్ర తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని అధికారులు మంత్రి లోకేశ్‌కు వివరించారు. తుపాను ఏ ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉందనే వివరాలను లోకేశ్ ఆరా తీశారు. అలాగే, నిన్నటి నుంచి వివిధ జిల్లాల్లో నమోదైన వర్షపాతం లెక్కలను అడిగి తెలుసుకున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తుపాను వల్ల పంటలకు వాటిల్లే నష్టంపై కూడా మంత్రి ఆరా తీశారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని లోకేశ్ స్పష్టం చేశారు.

## నాలుగు రాష్ట్రాల్లో 25 ఎన్డీఆర్ఎఫ్ బృందాల మోహరింపు

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ఆంధ్రప్రదేశ్ తీరానికి మరింత చేరువైంది. ఈ నేపథ్యంలో కాకినాడ పోర్టులో అత్యంత తీవ్రమైన హెచ్చరిక అయిన 10వ నంబర్ ప్రమాద సిగ్నల్‌ను అధికారులు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం జాతీయ విపత్తు స్పందన దళం పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది. మొత్తం 25 బృందాలను ఏపీ, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు



తరలించారు.ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నరేందర్ సింగ్ బుందేలా నేడు మీడియాతో మాట్లాడుతూ, తుపానును ఎదుర్కొనేందుకు తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. "కొన్ని రోజుల క్రితమే కేబినెట్ సెక్రటరీ స్వయంగా సమీక్ష సమావేశం నిర్వహించి, నష్టాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న తీర ప్రాంతాల్లో మా బృందాలను ముందస్తుగానే మోహరించాం. తీరం దాటిన తర్వాత తలెత్తే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం" అని వివరించారు.బంగాళాఖాతంలో తుపాను తీవ్రత పెరుగుతుండటంతో విశాఖపట్నంలోని తుపాను హెచ్చరికల కేంద్రం తీర ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేసింది. కాకినాడలో 10వ నంబర్ సిగ్నల్ ఎగురవేయగా, విశాఖపట్నం, గంగవరం, కళింగపట్నం, భీమునిపట్నం పోర్టులలో 9వ నంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు.ఈ తుపాను ప్రభావం పొరుగు రాష్ట్రమైన తమిళనాడుపైనా ఉండవచ్చన్న అంచనాలతో అక్కడి ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. చెన్నైలోని రిపన్ బిల్డింగ్‌లో ఉన్న కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సన్నద్ధతను పరిశీలించారు.

## తుపాను బాధితులకు సాయం చేయండి

### కాంగ్రెస్ శ్రేణులకు షర్మిల దిశానిర్దేశం

అమరావతి: మొంథా తుఫాను సృష్టిస్తున్న విపత్కర పరిస్థితుల్లో ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా నిలవాలని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.తుపాను ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని షర్మిల సూచించారు. "ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే విషయ ంలో మన నాయకులు ముందుండాలి. ప్రాణనష్టం జరగకుండా చూడటం మనందరి బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడమే మన కర్తవ్యమని తెలిపారు.మరోవైపు, మొంథా తుఫాను




ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. రహదారులు చెరువులను తలపిస్తుం డగా, అనేక లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. దీంతో అధికార యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ప్రభావిత ప్రాం తాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తు న్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమ త్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి సమస్య రాకూడదు



రాయల్ జర్నలిజం (బాపట్ల)అక్టోబర్ 28 మొంథా తుపాను దాటికి బాపట్ల జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి, ఏపీ చేనేత జోలి శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకుఉధృతంగా ప్రవహిస్తున్న హైదరిపేటలోని నల్లమడ కాల్వను పరిశీలించారు. కాల్వ పరివాహక ప్రాంతం వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు.తుపాను తాకిడికి ప్రజలు, పశువుల ప్రాణాలకు ఎలాంటి నష్టం జరగరాదని, ఆస్తి నష్టాన్ని తగ్గించాలని దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి సిసోడియా చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా చక్కని ప్రణాళికతో ముందుకు సాగడంపై అభినందించారు. పంట కాల్వల ప్రవాహంతో ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా చూడాలన్నారు.తుపానును ఎదురుకోవడానికి సమగ్ర ప్రణాళికతో ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో చేపడుతున్న సహాయక కార్యక్రమాల గురించి వివరించారు. 30 ప్రధాన కాల్వలు, 42 మధ్యస్థ కాల్వలు జిల్లాలో ఉండగా, 103 గ్రామాలను తాకుతూ ఆ కాల్వలు వెళ్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 440 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 6,664 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. ఆశ్రయం పొందుతున్న వారికి అలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నల్లమడ, తుంగభద్ర కాల్వల పరివాహక ప్రాంతాల గురించి వివరించారు. జిల్లాలో పరిస్థితులు, సహాయక చర్యలపై సిసోడియాకు జిల్లా కలెక్టర్ సమగ్ర నివేదికను అందించారు.ఆయన వెంట జల వనరుల శాఖ జిల్లా అధికారి అబూతలీమ్, జెఈ సునీత, తదితరులు ఉన్నారు.

# తూర్పు తుంగభద్ర కాల్వలు పరివాహక ప్రాంతాలు పరిశీలించిన కలెక్టర్



రాయల్ జర్నలిజం (బాపట్ల),అక్టోబర్ 28 పంట కాల్వల పరివాహక ప్రాంతాల్లో నివాసముండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్లలోని నల్లమడ(నాగరాజు కాల్వ), తూర్పు తుంగభద్ర కాల్వలు, పరివాహక ప్రాంతాలను జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలిసి మంగళవారం పరిశీలించారు.మొంథా తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున పంట కాల్వలకు భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. నీటి ప్రవాహంతో పరివాహక ప్రాంతాలలో నివాసముంటున్న గృహాలలోకి వరద నీరు రాకముందే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అత్యంత వేగంగా వారిని తరలించడం ద్వారా పొంచిఉన్న ప్రమాదాన్ని ముందస్తుగా అరికట్టవచ్చున్నారు. నల్లమడ కాల్వలో ప్రస్తుతం 12 వేల క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి చేరుతుందన్నారు. ఈ ప్రవాహం మరింత పెరగనుందన్నారు. ఆ కాల్వ గట్లు బలహీనంగా ఉన్న జిల్లెలమూడి గ్రామం, జమ్ములపాలెంలోని వెస్ట్ సైడ్ డ్రైన్, హైదరిపేటలోని నల్లమడ కాల్వలను పరిశీలించారు. కర్లపాలెంలోని ఈస్ట్ తుంగభద్ర కాల్వ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. ఆవాస ప్రాంతాలలో ప్రజలను తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదన్నారు. ప్రజలు సురక్షితంగా ఉండడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు ఒదన్నారు.ఆయన వెంట జలవనరుల శాఖ అధికారి అబుతలీమ్, ఉపకార్య నిర్వాహక ఇంజినీర్ ఇంకొల్లు ధనలక్ష్మి,జేఈ సునీత, తదితరులు ఉన్నారు.



# అధైర్యపడొద్దు.. మేమున్నాం

## పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం



గుంటూరు,అక్టోబర్ 28 : జోరువా నలోనూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం ఉదయాన్నే వార్డుల పర్యటనకు వెళ్లారు. మొథాన్ తుపాను నేపథ్యంలో భయపడాల్సిన పని లేదని, 24/7 మీ వెంటనే ఉంటామని ప్రజలకు అభయం కలిగించారు. బొంగరాల బీడు, గడ్డిపాడు, బసవతారక రామ నగర్, మద్దిరాల కాలనీ, నెహ్రూ నగర్, రామిరెడ్డి తోట, వినోభా నగర్, ఇస్రాయెల్ పేట, జున్నుసైదా నగర్ ప్రాంతాలకు వెళ్లి స్థానిక ప్రజలతో మాట్లాడారు. సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అత్యవసరమైతే బయటికి రావాలని సూచించారు. కాలువలను పరిశీలించి ఎప్పటికప్పుడు షిల్టు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. చిన్న పిల్లలను బయటికి పంపించవద్దని సూచించారు. ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని చెప్పారు. మంచినీరు కాచి తాగాలని, చెట్ల కింద ఉండకూడదని సూచించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. అక్కడ భోజన వసతి వంటి సదుపాయాలను అడిగి తెలుసు కున్నారు. మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచిం చారు. విద్యుత్ వ్యవస్థపై అప్రమత్తంగా ఉండాలని, స్తంభాలు, వైర్లను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవా లన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు



# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అన్నం సతీష్ ప్రభాకర్



రాయల్ జర్నలిజం (బాపట్ల)అక్టోబర్ 28 తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలను ఎంతగానో అప్రమత్తం చేశాయని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ తెలియజేశారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలతోపాటు వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలి. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ముందస్తు చర్యలతో జిల్లా ప్రజలను మరింత అప్రమత్తం చేశారు.పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను తరలించి ఆస్తి,ప్రాణ నష్టాలు లేకుండా అధికార యంత్రాంగం కృషి చేస్తుంది.రాత్రికి తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో భారీ గాలులు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమయ్యి బయటకు వచ్చే సమయాలలో అధికారులకు సమాచారం ఇచ్చి బయటికి రావాలి.పూరి గుడిసెలలో ఉండే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి. వృద్ధులు, చిన్నారులు, బాలింతలు,గర్భిణీలు, వైద్యాధికారుల సూచనలు పాటించి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ తెలియజేశారు.

# పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి సహాయం చెయ్యడం మానవతా ధర్మం



కర్లపాలెం,అక్టోబర్ 28: కర్లపాలెం మండలం పరిధిలో ఉన్న పునరావస కేంద్రాల్లో ఉన్న వారికి సహాయం చేయుట అభినందనీయమని బాపట్ల డి.ఎస్.పి జి రామాంజనేయులు అన్నారు.మంగళవారం ఎండి .మొహిద్దిన్ బేగ్ సహకారంతో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమక్షంలో మండల పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంతమైన తుమ్మలపల్లి లో 50 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొహిద్దిన్ బేగ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటము మానవతా ధర్మమని అన్నారు.ఈకార్యక్రమంలో బాపట్ల సీఐ హరికృష్ణ, కర్లపాల్ ఎస్ఐ రవీంద్ర, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు, మందపాటి పరమానంద కుమార్, కర్లపాలెం గ్రామ ఉపసర్పంచ్ పటాన్, అజీమ్ ఖాన్, సర్పంచి దెబ్బకూటి ఏడుకొండలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



గుంటూరు, :మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉంది. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మంగళవారం ఉదయం 7 గంటల నుంచే క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించారు. ఇందులో నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసుల కూడా ఉన్నారు. తుఫాను నేపథ్యంలో సహాయ పునరావాస కార్యక్రమాలను, సన్నద్ధత ఏర్పాట్లను పరిశీలించారు. బుడంపాడులో పీకల వాగు అవుట్ ఫ్లో డ్రెయిన్ పరిశీలించారు. డ్రెయిన్ లో వరద నీరు సక్రమంగా ప్రవహించేలా అడ్డంకులు తొలగించాలని, నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అవుట్ ఫ్లో డ్రెయిన్ లో ప్లాస్టిక్ , ఇతర వ్యర్థాలు అడ్డుకోవడానికి ఏర్పాటుచేసిన ఇనుప జల్లెడ వల్ల వరద నీరు ప్రవాహానికి ఇబ్బంది ఉందని వెంటనే దాన్ని తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. బుడంపాడు విష్ణు సదనములో, స్తంభాల గరువు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ పారిశుధ్యం, మంచినీరు భోజన సౌకర్యాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఉన్న పిల్లలకు పాలు అందించాలని, అల్పాహారం, భోజనం, సురక్షితమైన తాగునీరు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగానికి ప్రజల సహకరించి పునరావాస కేంద్రాలకు తరలి రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కేంద్రాల్లో మంచి ఆహార పానీయాలు, వసతి కల్పించడం జరిగిందని చెప్పారు. తాడికొండ మండలం అమరావతి రహదారిపై లాం వాగులో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. తుళ్లూరు లో రాజధాని ప్రాంత పనులు నిర్వహిస్తున్న ఆర్ వీ ఆర్ సంస్థ కార్మికుల తాత్కాలిక వసతి కేంద్రాలను పరిశీలించారు. తుఫాను గాలులు నేపథ్యంలో తాత్కాలిక షెడ్లుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటే కార్మికులను వెంటనే రక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.తుఫానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని దీంతోపాటు డివిజన్, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫానుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలియజేయవచ్చని, అలాగే సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులపై తక్షణం స్పందించడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ తో కలిసి మంగళగిరి రెవిన్యూ డివిజన్ తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం కమ్యూనిటీ హాల్లో, ఇప్పటం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# మొంథా తుఫాన్ గురించి సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు

## ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా అసత్య ప్రచారాలు చేయవద్దు

## పోలీస్ శాఖ లేదా ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక ప్రకటనలు మాత్రమే విశ్వసించాలి: బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్

రాయల్ జర్నలిజం (బాపట్ల)అక్టోబర్ 28 మొంథా తుఫాన్ గురించి సోషల్ మీడియా వేదికలలో వచ్చే అసత్య ప్రచారాలను, రూమర్లు లేదా భయాందోళన కలిగించే పోస్టులు నమ్మవద్దని, అటువంటివి ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసినా, ఫార్వర్డ్ చేయవద్దని జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొంథా తుఫాన్ లాంటి విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజలకు భద్రత కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే కొంతమంది వ్యక్తులు దురుద్దేశపూర్వకంగా సోషల్ మీడియా వేదికగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధమైన తప్పుడు వార్త కథనాలను, అసత్యాలను ప్రచారం చేస్తున్నారన్నారు. అటువంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఎస్పీ తెలిపారు. ప్రభుత్వం నుండి వాతావరణ శాఖ నుండి లేదా పోలీస్ శాఖ నుండి అధికారికంగా వచ్చే ప్రకటనలు మాత్రమే విశ్వసించాలన్నారు. ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా అసత్య ప్రచారాలను, వదంతులను వ్యాపింప చేయవద్దని సూచించారు. ఏదైనా సమాచారాన్ని సోషల్ మీడియా వేదికలలో పోస్ట్ చేసే ముందు, ఫార్వర్డ్ చేసే ముందు దాని గురించి పూర్తి వాస్తవ సమాచారాన్ని సంబంధిత అధికారుల నుండి నిర్ధారించుకున్న తర్వాతనే సోషల్ మీడియా వేదికలో పంచుకోవాలని తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు సహాయం అందించడానికి పోలీస్ యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు. ఏదైనా పోలీస్ సహాయం అవసరమైతే తక్షణం టోల్ ఫ్రీ నెంబర్ 112 కు లేదా బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ నెంబర్ 8333813228 కు కాల్ చెయ్యాలన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNLISAM

# మొంధా తుఫాను నేపథ్యంలో ప్రజా సమస్యలపై మద్దులూరి విస్తృత పర్యటన



చీరాల,అక్టోబర్ 28: చీరాల నియోజకవర్గ మందు మొంధా తుఫాను వల్ల ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు పరిష్కరించి వాటిపై చర్యలు తీసుకోవాలని సమీక్షా సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఈ కార్యక్రమంలో ఆర్డీవోంస్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు , రాష్ట్ర చేనేత సహకార సంఘాల చైర్మన్ సజ్జ హేమలత, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు , మున్సిపల్ కమిషనర్ రషీద్ , మున్సిపల్ డి.ఇ. రఘురాం, మున్సిపల్ ఏ.ఈ. రవికుమార్ , మున్సిపల్ టి.పి.ఓ శ్రీనివాసరావు, చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు. గడిచిన రెండు రోజులుగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలని సందర్శించి ముఖ్యమైన ప్రాంతాలు తోటవారిపాలెం చంద్రమౌళి కాలనీ, చల్లారెడ్డి పాలెం చేనేతపురి కాలనీ



పరిస్థితులు చూసి, గిరిజన తండాల్లో ఉన్న ప్రాంతాలు సందర్శించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో వారిని తరలించటం జరిగినది. పలు పునరావాస కేంద్రాల్లో ఏర్పాటుచేసిన అల్పాహారం, భోజన వసతి సౌకర్యాలని పరిశీలించి అల్పాహారాన్ని బాధితులకు పంచి దాన్ని నాణ్యత పరిశీలించి, భోజనం ఏర్పాట్లు పరిశీలించటం జరిగినది. కొన్నిచోట్ల బియ్యం, కూరకాయలు దాతల సహకారంతో అందించారు. పునరావాస ఏర్పాటు పరిశీలించి సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చీరాల డివిజనల్ సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ మొయిన్ , చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ , చీరాల ఎంపీడీవో విజయ శ్రీ , చీరాల మండలం స్పెషల్ ఆఫీసర్ , వేటపాలెం మండలం ఎమ్మార్వో శ్రీమతి గీత , చీరాల పట్టణ సిఐ సుబ్బారావు, 2 పట్టణ



సిఐ నాగభూషణం, రూరల్ సీఐ శేషగిరిరావుగ, వేటపాలెం మండలం ఎంపీడీవో రాజేష్ బాబు , వేటపాలెం మండలం స్పెషల్ ఆఫీసర్, చీరాల నియోజకవర్గంలోని అందరు సబ్ ఇన్స్పెక్టర్లు, చీరాల మండలం వేటపాలెం మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు వారి సిబ్బంది, కానిస్టేబుల్స్, హెూంగార్డ్స్, ఆరోగ్య కార్యకర్తలు తదితర అందరూ పాల్గొనగ పునరవాస కేంద్రాల్లో జరుగుతున్న ఏర్పాట్లపై పర్యవేక్షణ నిర్వహించారు. పలు స్వచ్ఛంద సంస్థలను, సేవా తత్పరులను కూడా బాధితులని ఆదుకోమని తెలిపారు. మోడల్ స్కూల్ నందు పునరావాస కేంద్రంలో ఒక సోదరి దుప్పట్లను, దేశాయిపేట పునరావాస కేంద్రంలో వేటపాలెం వాసవి క్లబ్ వారు భోజన ఏర్పాట్లు నిర్వహించారు. నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులను, కార్యకర్తలందరిని మొంధా తుఫాను సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వ సిబ్బందితో పాటు పాల్గొనమని తెలపటం జరిగినది.

# మేమున్నామంటూ ఆర్డీవోల భరోసా

## క్షేత్రస్థాయిలో కె.చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురిల విస్తృత తనిఖీలు



విజయవాడ,అక్టోబర్ 28 :విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య మంగళవారం విజయవాడ అర్బన్ పరిధిలోని చిట్టినగర్, గుణదలతో పాటు మొగల్రాజపురంలో కొండచరియల ముప్పు ఉన్న ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే దాదాపు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అప్రమత్తంగా ఉండాలని.. నిర్లక్ష్యం చేయకుండా పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. విజయవాడ నగరంలో ప్రమాదకరంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయం గోడ అంచున నివసిస్తున్న 13 కుటుంబాలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించారు. వీఎంసీ, ఆర్ అండ్ బి అధికారుల సహకారంతో శిథిలావస్థలో ఉన్న ఆ గోడను తొలగించారు. మాచవరం అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం, ఆర్ఆర్ పేట పునరావాస కేంద్రం, మాచవరంలో దుర్బలంగా (వల్నరబుల్) భవనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. బుడమేరు కాలువ ప్రవాహాన్ని మధ్యకట్ట నుంచి గూడవల్లి వరకు పరిశీలించారు.తిరువూరు ఆర్డీవో కె.మాధురి.. ఎ.కొండూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా మండలాల సత్వర స్పందన బృందాలతో (రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్) సమావేశమై, పలు సూచనలు చేశారు. ఎ.కొండూరు ఎంపీడీవో కార్యాలయంలో విపత్తు ప్రతిస్పందనకు సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, కంభంపాడు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో, రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురంలో, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో, విస్సన్నపేట మండలంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులకు సూచించారు.నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ అనాసాగరం, నందిగామ బీవీఆర్ కాలనీలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ఐతవరం గ్రామంలో వరి పొలాలను, రైతు సేవా కేంద్రాన్ని, పునరావాస కేంద్రాన్ని, నందిగామలో వరద



ముప్పు ఉంచి ఉన్న డీవీఆర్ కాలనీని పరిశీలించారు. జగ్గయ్యపేటలో పురపాలక సంఘ కార్యాలయంలో విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రకటించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం : మొంత తుఫాను వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మంగళవారం ఉదయం మంత్రివర్యులు మచిలీపట్నం మండలంలోని సుల్తానగరం గోల్డ్ కన్వెన్షన్ హాల్ , 50 వ డివిజన్లోని నారాయణపురంలోనీ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ మోటార్లతో మురికి కాలువలోని నీటిని పక్కనున్న చెరువులోకి తోడే కార్యక్రమాన్ని మంత్రి పరిశీలిం చారు. సుల్తానగరంలో మంత్రి మురుగునీటి వ్యవస్థను పరిశీలిం చారు. అనంతరం 50 వ డివిజన్ నారాయణపురంలోనీ వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్నీ అక్కడే పై భవనం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. మంత్రి డివిజన్లోని వీధులన్నీ కాలినడకన వర్షపు నీటిలోనే తిరిగి అక్కడి ప్రజలతో మమేకమై వారు ఎలా ఉన్నారంటూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో మురికి కాలువలు వర్షపు నీటితో నిండిపోయి పొంగి రోడ్డుపైనా నిలిచిపోవడం మంత్రి గమనించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ రహదారి ఎత్తు తగ్గడంతో వర్షపు నీరు ఇండ్లలోకి వస్తుందని, మోకాటి లోతులో నీరు ఉందని, పిల్లలు జ్వరాలు జబ్బులతో చాలా ఇబ్బంది పడుతున్నామని, కొందరు ఇల్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వెంటనే స్పందిస్తూ వారు ఎలాగున్నారు అని తెలుసుకోవడానికి తాను వచ్చానని అంటూ వారి ఇబ్బందులను తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నారాయణపురంలోనే సుందరయ్య భవన్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని, అక్కడ ప్రజలకు ఆహారము మంచినీరు తదితర సౌకర్యాలతో పాటు ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశామన్నారు. శిబిరాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలోని 40, 42, 50 డివిజన్లో, శివగంగ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచి ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్నారు. వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేసి బయటకు దూరంగా మళ్ళిస్తున్నామన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మచిలీపట్నం నియోజకవర్గంలో 18 సహాయక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో దక్షిణంలో 11, ఉత్తరంలో 7 సురక్షిత పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇంకా అవసరమైతే అదనంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఆ కేంద్రాల్లో మంచినీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలతో పాటు వారికి కావలసిన మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఉచితంగా వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశామని, జ్వరము, జలుబు, దగ్గు తదితర అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు. రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించు కుంటూ తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. నారాయణపురంలో సుందరయ్య భవన్ లోని వార్డు సచివాలయంలోనే పునరావాస సహాయక శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఎవరైనా సరే ఇబ్బంది పడకుండా ఆ శిబిరంలో సురక్షితంగా ఉండి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుధ్యం ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఇటీవల మురికి కాలువల్లో పూడికలు తీయడంతో పాటు ఆక్రమణలు కూడా తొలగించడం వలన వర్షపు నీటి పారుదల సాఫీగా జరుగుతుందన్నారు. ప్రస్తుతం 13 కోట్ల రూపాయలతో మురికినీటి వ్యవస్థను బాగుపరుస్తున్నామని మరో 60 కోట్ల రూపాయలు కూడా మురుగునీటి వ్యవస్థ మెరుగుపరిచేందుకు ఖర్చు చేస్తున్నామన్నారు.మచిలీపట్నం నగరంలో మురుగునీటి సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రజారోగ్య శాఖ ద్వారా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామన్నారుఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, తహసిల్దారు మధుసూదన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక నాయకులు ఇలియాస్ భాష, వెంకటస్వామి, వెంకన్న తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# మొంధా తుఫాను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది.: ఇంచార్జ్ మినిస్టర్ సుభాష్

మచిలీపట్నం : మొంత తుఫానును సమర్థవంతంగా ఎదుర్కనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సిద్ధంగా ఉందని రాష్ట్ర కార్మికులు, కర్మాగారాలు, బాయిలర్లు, బీమా వైద్య సేవల శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి మచిలీపట్నం మండలంలోని తాళ్లపాలెం పంచాయతీ గిరిపురంలో మండల పరిషత్ పాఠశాల లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి ప్రజలతో అందరూ బాగున్నారా అని వారు విచారించారు. అనంతరం మంగినపూడి బీచ్ ను సందర్శించి అక్కడ ఎగిసిపడుతున్న అలలను, బలమైన ఈదురుగాలులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మొంత తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం అంతా పూర్తిగా ఏర్పాట్లు చేసిందన్నారు.జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, ప్రమాదాలు ప్రాంతాల నుండి ప్రజలను తరలించేందుకు 222 సురక్షిత పునరావాస కేంద్రాలను గుర్తించామన్నారు. అందులో అవసరాన్ని బట్టి 162 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.అందులో ప్రస్తుతం ఉన్న 2,497 కుటుంబాలకు కావలసిన మంచినీరు, ఆహారము తదితర మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.జిల్లాలో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అందులో ఒకటి మచిలీపట్నం రెండవది గుడివాడలో ఉన్నాయన్నారు. అలాగే నావికాదళం, సైనిక దళం సేవలను కూడా అవసరమైన పక్షంలో వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రెవెన్యూ, పోలీసు, విద్యుత్తు తదితర అన్ని ప్రభుత్వ శాఖలు తుఫాను సహాయక చర్యలు చేపట్టేందుకు చాలా అప్రమత్తంగా ఉన్నారన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినకుండా మొబైల్ నెట్వర్క్



సంబంధించి అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేసామన్నారు. అలాగే అన్ని పునరావాస కేంద్రాల్లోనూ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు.వాతావరణ శాఖ ప్రకటించిన తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థులందరికీ సెలవులు ప్రకటించామని వారితో పాటు ప్రజలందరూ కూడా బయటకు రాకుండా సురక్షితంగా వారి ఇండ్లలోనే జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సహకరించాలన్నారు. మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వాయుగుండంగా మారి తీవ్రమైన తుఫానుగా రూపాంతరం చెందిందన్నారు. ఈరోజు రాత్రికి మచిలీపట్నం కాకినాడ మధ్యలో మొంత తుఫాను తీరం దాటనుందన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చేశామన్నారు. జిల్లాలో గత రెండు మూడు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తుఫాను రాబోతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరడం జరుగుతున్నదన్నారు.రెవెన్యూ, పోలీసు తదితర అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లాకు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చాయని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా కాపాడేందుకు వారు సిద్ధంగా ఉన్నారన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా వారి కోసం జిల్లాలో 200 పైగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, వారికి మంచినీరు, ఆహారము తదితర మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.ప్రజలకు మంచినీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా జనరేటర్ ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మచిలీపట్నంలో ఈరోజు ఇప్పటివరకు 21 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. వర్షపాతం ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఈదురుగాలులు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వీస్తున్నాయని, ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు సముద్రం ఉధృతంగా ఉందన్నారు.చెట్లు, గోడలు పడిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ప్రాణ నష్టం జరగకుండా అక్కడి ప్రజలను యుద్ధ ప్రాతిపదికన సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామన్నారు.నగరంలో మురికి కాలువలో పూడికలు తీయడంతో పాటు ఆక్రమణలు తొలగించడం వలన కొంత మేరకు వరద నీరు ప్రవాహం సజావుగా సాగుతుందన్నారు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మొంత తుఫాను వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుందన్నారుప్రమాదం జరిగే ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకునీ సహకరించాలన్నారు. ఈ పర్యటనలో మంత్రులు వెంట మచిలీపట్నం డివిజన్ ఇంచార్జ్ గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, ఎంపీడీవో వెంకటేశు, తహసిల్దారు నాగభూషణం మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం**

తూర్పుగోదావరి జిల్లా నామవరం డి–బ్లాక్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ కీర్తి చేకూరి ఈరోజు తనిఖీ చేశారు. వర్షాలు, తుపాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ఏర్పాటు చేసిన వసతులను ఆమె పరిశీలించారు. కేంద్రంలో తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ కీర్తి చేకూరి పునరావాస కేంద్రంలో నివసిస్తున్న కుటుంబాలతో ముఖాముఖి సంభాషణ జరిపి వారి అవసరాలను తెలుసుకున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు సౌకర్యంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అవసరమైన వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్శనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. భాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ అధికారి కే. ఎన్. జ్యోతి, ఎంపీడీవో, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ “ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అవసరమైతే అదనపు పునరావాస కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తాం. ప్రతి అధికారి తన పరిధిలో అప్రమత్తంగా ఉండాలి” అని పేర్కొన్నారు.



## అధ్యక్ష పీఠాన్ని వదలబోనంటోన్న ట్రంప్- మూడోసారి ఎన్నికల్లో పోటీకి సై



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం ఆసియాలో పర్యటిస్తోన్నారు. అయిదు రోజుల పాటు మూడు దేశాల్లో పర్యటించాల్సి ఉంది. మలేషియా పర్యటన ముగిసింది. ప్రస్తుతం ఆయన జపాన్ లో ఉన్నారు. దీని తర్వాత దక్షిణ కొరియాలో అడుగు పెట్టనున్నారు. ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆసియాలో ఇది ఆయన తొలి పర్యటన కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే- ఆయన చేపట్టిన సుదీర్ఘ విదేశీ యాత్ర కూడా ఇదే.ఈ సందర్భంగా ఎయిర్ ఫోర్స్ వన్ లో విలేకరులతో మాట్లాడారు. 2028లో మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ మూడోసారి పోటీ చేయాలంటూ వైట్‌హౌస్ మాజీ స్ట్రాటజిస్ట్ స్టీవ్ బ్యానన్ చేసిన సూచనల గురించి విలేకరులు ప్రశ్నించగా సానుకూలంగా స్పందించారు. 2028 ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నానని స్పష్టం చేశారు.తొలి టర్మ్ లో సాధించలేని కొన్ని పనులు ఇప్పుడు పూర్తయ్యాయని, అవి మంచి ఫలితాలు ఇచ్చాయని ట్రంప్ బదులిచ్చారు. మూడోసారి కూడా పోటీ చేస్తే బాగుంటుందనే ఆలోచన ఉందని, ఇంకా చాలా సమయం ఉందని, ప్రస్తుతం దీనిపై పెద్దగా దృష్టి పెట్టట్లేదని అన్నారు. తన పదవీకాలం తర్వాత రిపబ్లికన్ పార్టీకి నాయకత్వం వహించే అవకాశం ఉన్న వారి గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. 2028 అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులుగా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నుంచి తనకు పోటీ ఎదురవుతుందని చెప్పారు.మార్కో రూబియోను చాలా మంచి వ్యక్తిగా అభివర్ణించారు. తన కేబినెట్ లో గొప్పవాళ్లు ఉన్నారని, వారిలో ఒకరు (మార్కో రూబియో) ప్రస్తుతం ఎయిర్ ఫోర్స్ వన్ లో మీ పక్కనే ఉన్నారని చెప్పారు. జేడీ వాన్స్‌ను కూడా ట్రంప్ ప్రశంసించారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరిజోడి అని కితాబిచ్చారు. 2028 అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వంపై ఈ ఇద్దరి నుంచి ఎవరితో తనకు గట్టి పోటీ వస్తుందో తెలియదని వ్యాఖ్యానించారు.తన మలేసియా పర్యటన విజయవంతమైందని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధానంగా వాణిజ్యం, భూముల డెవలప్మెంట్ పై మలేసియాతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని అన్నారు. ముఖ్యంగా- థాయ్ లాండ్, కంబోడియా మధ్య శాంతి ఒప్పందంపై సంతకం చేశానని తెలిపారు. ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని బ్రేక్ వేయడం వల్ల మిలియన్ల మంది ప్రాణాలను కాపాడానని ట్రంప్ చెప్పారు.

## తుఫాను వేళ ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల రద్దు - కీలక సూచనలు..!




అమరావతి : మొంథా తుఫాను ఉగ్రరూపం దాల్చుతుంది. తీరానికి సమీపిస్తున్న వేళ మరింత ప్రచండ గాలుల తో పాటుగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. తీర ప్రాంత జిల్లాలకు బిగ్ అలర్ట్ జారీ అయ్యాయి. తుఫాను ప్రభావం రవాణా వ్యవస్థ పైనా పడింది. పెద్ద సంఖ్యలో రైళ్లు.. విమానాలు రద్దు చేసారు. తుఫాను వేళ.. ఆర్టీసీ సేవల కొనసాగింపు పైన ఉన్నతాధికారులు సమీక్ష చేసారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అదే సమయంలో అదనపు సిబ్బందిని మొహరించారు. ప్రయాణీకులకు పలు సూచనలు చేసారు.మొంథా తుఫాను ప్రభావం మొదలైంది. పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ రాత్రికి కాకినాడ – తుని సమీపంలో తుఫాను తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. తీర ప్రాంతాల్లో ప్రజలను శిబిరాలకు తరలిస్తున్నారు. సౌండ్ అలర్ట్స్ తో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఇదే సమయంలో విశాఖ కేంద్రంగా పలు రైళ్లను మూడు రోజుల పాటు రద్దు చేసారు. దక్షిణ మధ్య రైల్వే 72 రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. విశాఖ, విజయవాడ, రాజమండ్రి నుంచి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దయ్యాయి. ఈ మూడు రోజుల పాటు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. దీంతో.. తుఫాను సమయంలో ఆర్టీసీ బస్సుల రాకపోకలు.. సంసిద్ధత పైన ఉన్నతాధికారులు సమీక్ష చేసారు. పలు నిర్ణయాలు తీసుకున్నారు.తుఫాను దృష్ట్యా ఏపీఎస్?ఆర్టీసీ అప్రమత్తమైంది. వేగంగా ఈదురు గాలులు, భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల అధికారులతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎండీ దిశానిర్దేశం చేశారు. పరిస్థితులకు అనుగుణంగా బస్సులు నడపాలని ఆదేశించారు. ఎక్కడా ప్రమాదాలకు తావివ్వకుండా బస్సులు నడపాలని ప్రయాణికుల రద్దీ మేరకు మాత్రమే దూరప్రాంత బస్సులు నడపాలని సూచించారు. రద్దీ లేని ప్రాంతాలకు అవసరమైతే సర్వీసులు నిలిపివేయాలని ఎండీ సూచించారు. వంతెనలు, రోడ్లపై వాగులు, ప్రవహించే ప్రాంతాలకు బస్సులు నిలిపివేయాలని నిర్దేశించారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల వినతి మేరకు వెంటనే బస్సులు ఏర్పాటు చేయాలని అలానే బస్టాండ్లలో ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేసారు.

## ఆర్జేడీ బిగ్ షాక్.. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, నలుగురు మాజీలపై వేటు !



న్యూఢిల్లీ : బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల హడావిడి నెలకొంది. ఈ నేపథ్యంలో అధికార ప్రతిపక్షాలు ప్రచారం లో దూసుకుపోతున్నాయి. అయితే అనూహ్య నిర్ణయాలతో రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ఇప్పటికే ఎన్డీయే అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందున బీజేపీ నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఆరుగురు నాయకులపై బీజేపీ వేటు వేసింది. బీజేపీ బహిష్కరించిన వారిలో ప్రస్తుత ఎమ్మెల్యే పవన్ యాదవ్ కూడా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నుండి టికెట్ లభించకపోవడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో ఈ డిసిషన్ తీసుకున్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలోనే ఇప్పుడు ప్రతిపక్ష ఆర్జేడీ పార్టీ సైతం కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఆరోపణలతో 27 మంది నాయకులను బహిష్కరించింది. వీరిలో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఈ బహిష్కరణ విషయాన్ని పార్టీ నేత మంగని లాల్ మండల్ వెల్లడించారు. బహిష్కరించబడిన నాయకులను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి కూడా సస్పెండ్ చేసినట్లు తెలిపారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.కాగా మహాగఠ్‌బంధన్ అభ్యర్థులకు వ్యతిరే కంగా పనిచేస్తున్నందున నేతలపై చర్య తీసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. బహిష్కరణకు గురైన 27 మందిలో.. ఎమ్మెల్యేలు చోటే లాల్ రాయ్, మహ్మద్ కమ్రాన్‌తో పాటు నలుగురు మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రధాన పోటీ ఎన్డీయే కూటమి, మహాగఠ్‌బంధన్ మధ్య నెలకొంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ, బీజేపీతో కలసి పోటీకి సిద్ధమవుతుండగా.. మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ఆర్జేడీ తరఫున యువతకు చేరువ కావడానికి ప్రయత్నిస్తున్నారు.ఇక బిహార్‌లో వచ్చే నెల 6, 11 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల సిద్ధతను పర్యవేక్షిస్తోంది. దాదాపు 12 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## ఏపీ ప్రజలకు బిగ్ షాక్.. ఆ నిర్మాణాల కూల్చివేత!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీలో అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న లేఅవుట్ల విషయంలో శుభవార్త చెప్పిన విషయం తెలిసిందే. అక్రమ లేఔట్ల క్రమబద్ధీకరణకు జనవరి 23వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని భావించిన క్రమంలో, తాజాగా రాష్ట్రవ్యాప్తంగా అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను, అదనపు అంతస్తులను కూల్చివేయడానికి ప్రభుత్వం సంచలన ఆదేశాలు ఇచ్చింది.అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారికి ఏపీ ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ మార్గదర్శకాలు వెలువడక ముందే ప్రధాన నగరాలలో కొందరు అనధికార నిర్మాణాలను చేపట్టారు. ఈ క్రమంలో 2025 ఆగస్టు 31 తర్వాత అనుమతులు తీసుకోకుండా కట్టిన భవనాలను గుర్తించి, వాటిని తొలగించాలని పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.పురపాలక, నగరపాలక సంస్థలకు, నగర పంచాయతీలకు వీటి తొలగింపు విషయంలో స్పష్టమైన




ఆదేశాలను ఇచ్చి ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. అనధికారిక నిర్మాణాలకు సంబంధించిన ఆధారాలను వెంటనే సేకరించాలని, అవి కట్ ఆఫ్ డేట్ తర్వాత నిర్మించారా లేదా అనేది గుర్తించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.2025 ఆగస్టు 31 తర్వాత చేపట్టిన అనధికార నిర్మాణాలను బిపిఎస్ లో క్రమబద్ధీకరించే అవకాశం లేదని, కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు వారి పరిధిలోని అనధికారిక నిర్మాణాలను గుర్తించి వివరాలను యాప్ లో అప్లోడ్ చేయాలని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో అనధికార నిర్మాణాలు జరగకుండా నిరోధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.ఇక ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఆగస్టు 31 2025 తర్వాత చేపట్టిన అనధికారిక నిర్మాణాలను చేసిన యజమానులు వణికిపోతున్నారు. బి పి ఎస్ లో రెగ్యులరైజ్ చేసుకోవడానికి అవకాశం కూడా లేదని చెప్పడంతో ఆందోళనలో ఉన్నారు. మొత్తానికి అనధికారిక లే అవుట్లను రెగ్యులరైజ్ చేసుకుంటున్న క్రమంలో, ఆగస్టు 31 తర్వాత కట్టిన వాటిని రెగ్యులరైజ్ చేసుకోవడం వీలు కాదని చెప్పడం వాటిని తొలగించాలని చెప్పడం వారికి నిజంగా షాక్ అనే చెప్పాలి.

## కారు టైర్లను ఎప్పుడు మార్చాలి? ఈ చిన్న తప్పు మీ ప్రాణాలకు ముప్పు!

అమరావతి : మీ కారుకు సంబంధించిన భద్రత, పనితీరులో కారు టైర్లు కీలక పాత్ర పోషిస్తాయి. రోడ్డుతో నిరంతరం సంబంధం కలిగి ఉండే ఈ టైర్లు అరిగిపోయినా లేదా పాతబడినా, రోడ్డుపై వాటి పట్టు తగ్గి ముఖ్యంగా తడి వాతావరణంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుంది. అందుకే సురక్షితమైన, సౌకర్యవంతమైన డ్రైవింగ్ అనుభవం కోసం ప్రతి డ్రైవర్ తమ కారు టైర్లను ఒక నిర్ణీత సమయం, దూరం తర్వాత మార్చవలసిన అవసరాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. కొత్తగా కారు కొనుగోలు చేసిన వారికి లేదా దీనిపై అవగాహన లేని వారికి టైర్లను మార్చడానికి సరైన సమయం ఎప్పుడు అనేది ఇక్కడ వివరంగా తెలుసుకోవచ్చు.కారు టైర్లను ఎన్ని కిలోమీటర్లు నడిపిన తర్వాత మార్చాలనే ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం లేదు. ఎందుకంటే ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ టైర్ నిపుణులు, తయారీదారులు సాధారణంగా 40,000 నుంచి 50,000 కిలోమీటర్ల మధ్య కారు నడిపిన తర్వాత టైర్లను మార్చాలని సిఫార్సు చేస్తారు. అయితే ఈ సిఫార్సు కేవలం మార్గదర్శకత్వం మాత్రమే. మీ డ్రైవింగ్ అలవాట్లు, మీరు ప్రయాణించే రోడ్డు పరిస్థితి, మీరు ఉపయోగిస్తున్న టైర్ నాణ్యత వంటి అంశాలు టైర్ జీవితకాలాన్ని ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు అధిక నాణ్యత గల టైర్లు లేదా మెరుగైన రోడ్లపై డ్రైవింగ్ చేసే వారికి 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం కూడా టైర్లు మన్నికను ఇవ్వవచ్చు.టైర్లు త్వరగా అరిగిపోవడానికి ప్రధాన కారణం ర్యాష్ డ్రైవింగ్. అధిక వేగంతో కారు నడపడం, ముఖ్యంగా తరచుగా అకస్మాత్తుగా బ్రేకులు వేయడం లేదా మూల మలుపుల వద్ద వేగాన్ని తగ్గించకపోవడం వల్ల టైర్లపై అదనపు ఒత్తిడి పడి త్వరగా అరిగిపోతాయి. దీనితో పాటు మీరు తరచుగా గుంతలు పడిన లేదా ఎగుడుదిగుడుగా ఉన్న (ఖరాబైన) రోడ్లపై డ్రైవ్ చేస్తుంటే టైర్ల జీవితకాలం వేగంగా తగ్గుతుంది. దీనికి విరుద్ధంగా హైవేలు లేదా మృదువైన రోడ్లపై డ్రైవ్ చేస్తే టైర్లు సాపేక్షంగా ఎక్కువ కాలం మన్నుతాయి. టైర్లలో సరైన గాలి ఒత్తిడి (ప్రెషర్) లేకపోవడం కూడా త్వరగా అరిగిపోవడానికి మరో ప్రధాన కారణం.టైర్లను మార్చడానికి కేవలం కిలోమీటర్ల దూరం మాత్రమే ప్రమాణం కాదు. టైర్ల వయస్సుపై కూడా దృష్టి పెట్టడం చాలా ముఖ్యం. మీరు మీ కారును తక్కువగా నడిపినా 40-50 వేల కిలోమీటర్ల లక్ష్యాన్ని చేరుకోకపోయినా, టైర్లను మార్చవలసిన సమయం రావచ్చు. సాధారణంగా కారు టైర్ల గరిష్ఠ జీవితకాలం 4




నుంచి 5 సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. ఈ సమయ పరిమితి తర్వాత టైర్లలోని రబ్బరు పాతబడి, గట్టిపడి, ఉపరితలంపై పగుళ్లు ఏర్పడవచ్చు. ఈ పగుళ్లు కనిపించకపోయినా రబ్బరు దాని పట్టు శక్తిని కోల్పోతుంది. ఇది రోడ్డుపై పట్టును బలహీనపరుస్తుంది. డ్రైవింగ్ చేసేటప్పుడు ఇది చాలా ప్రమాదకరం. అకస్మాత్తుగా టైరు పేలిపోయే ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. కాబట్టి భద్రత దృష్ట్యా కిలోమీటర్లతో పాటు టైర్ల వయస్సును కూడా తప్పకుండా లెక్కించాలి.

## మరో ప్రైవేట్ బస్సు దగ్ధం.. ముగ్గురు సజీవ దహనం !

అమరావతి : భారతదేశంలో ప్రైవేట్ బస్సుల్లో అగ్ని ప్రమాద వరుసగా చోటు చేసుకోవడం ప్రయాణికులలో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కర్నూలు, జైసల్మేర్‌లలో జరిగిన ఘోర ప్రమాదాలను మరువక ముందే, రాజస్థాన్‌లో మరో ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. రాజస్థాన్‌లోని జైపూర్-ఢిల్లీ రహదారిపై ప్రైవేట్ బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగింది. ఈ అనూహ్య ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.జైపూర్‌లోని మనోహర్‌పూర్ ప్రాంతంలో తోడి గ్రామంలోకి వస్తుండగా హైటెన్షన్ వైర్ తాకడం వల్ల బస్సులో మంటలు అంటుకున్నాయి. క్షణాల్లో మంటలు వ్యాపించి బస్సు దగ్ధమైంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. బస్సు రన్నింగ్‌లో ఉండగా షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ బస్సు ఇటుక బట్టీకి చెందిన కార్మికులను తీసుకెళ్తున్నట్టు చెబుతున్నారు. ఈ అనూహ్యఅ ఘటనతో వారి కుటుంబ



సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.క్షతగాత్రులను స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఐదుగురు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జైపూర్‌కు తరలించారు. మనోహర్‌పూర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కాగా గత వారం హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు దగ్గర మంటలు అంటుకుని దగ్ధమైంది. ఈ ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని కలవరపాటుకు గురి చేసింది, డ్రైవర్ నిర్లక్ష్యంగానే ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. అలానే జైసల్మేర్‌లో కూడా ప్రైవేట్ బస్సు ప్రమాదంలో 26 మంది మరణించిన విషయం తెలిసిందే.వరుసగా జరుగుతున్న ఈ ఘోర ప్రమాదాలు ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలు, వాహన నిర్వహణ.. డ్రైవర్ల శిక్షణపై తీవ్రమైన ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వం, రవాణా శాఖలు ఈ తరహా ప్రమాదాల నివారణకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు.. ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి :ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. కర్ణాటకలో అమలు చేస్తున్న విధానాన్ని పరిశీలించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఎస్సై ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించకపోవడాన్ని సవాల్ చేస్తూ ట్రాన్స్‌జెండర్ పిటిషన్ దాఖలు చేశారు. దరఖాస్తులో ట్రాన్స్‌జెండర్ ఆప్షన్ లేకపోవడం, కనీస అర్హత మార్కులు రాకపోవడం వంటి అంశాలపై కోర్టు ఆరా తీసింది. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం ఆశాభావం వ్యక్తం చేసింది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లు వివక్షకు గురవుతున్నారని.. కర్ణాటక రాష్ట్రంలో ఇప్పటికే ట్రాన్స్‌జెండర్లకు 1 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఆ విధానాన్ని పరిశీలించి, పూర్తి వివరాలను తమ ముందుంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు కోరింది. ఈ మేరకు పిటిషన్‌పై విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.ఎం గంగాభవాని అనే ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్ల విషయంలో 2019లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. 2018 నవంబర్ 1న ఎస్సై ఉద్యోగాలకు సంబంధించి.. ట్రాన్స్‌జెండర్స్‌కు రిజర్వేషన్ కల్పించకపోవడాన్ని సవాల్ చేశారు. ఎస్సైల ఉద్యోగ ప్రకటన సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఉందని పిటిషనర్ తరఫు లాయర్ వాదనలు వినిపించారు. పురుషుడిగా జన్మించి తర్వాత లింగమార్పిడి సర్జరీతో ట్రాన్స్‌జెండర్‌గా తన పిటిషనర్ మారారని కోర్టుకు తెలిపారు. ఎస్సై ఉద్యోగం కోసం దరఖాస్తులో పురుషులు, స్త్రీలకు మాత్రమే ఆప్షన్ ఇచ్చారని.. ట్రాన్స్‌జెండర్ ఆప్షన్ ఇవ్వలేదన్నారు. అందుకే పిటిషనర్ తప్పక స్త్రీగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చిందన్నారు.ఎస్సై ఉద్యోగాలకు సంబంధించి ప్రాథమిక రాతపరీక్ష రాసి 35శాతం మార్కులు సాధించిన విషయాన్ని కోర్టుకు లాయర్ వివరించారు. ఆ తర్వాత ప్రక్రియకు తన పిటిషనర్‌ను అనర్హులుగా ప్రకటించారని.. ఆ వెంటనే కోర్టును ఆశ్రయించగా, హైకోర్టు సింగిల్ జడ్జి ఆ పిటిషన్‌ను 2022 జనవరిలో కొట్టేస్తూ తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. మళ్లీ 2022లో సింగిల్ జడ్జి తీర్పును తన పిటిషనర్ గంగాభవానీ ధర్మాసనం ముందు అప్పీల్ చేశారన్నారు. తాజాగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారన్నారు.

## ఆలయంలో బిర్యానీ ప్యాకెట్లతో ఏకంగా రూ.కోటి ఆదాయం.. దేవుడి ప్రసాదంగా బిర్యానీ





అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని బలభద్రపురం సాయిబాబా ఆలయం భక్తులకు వినూత్నంగా రెడీ-టు-కుక్ బిర్యానీ ప్యాకెట్లను ప్రసాదంగా అందిస్తోంది. ఈ బిర్యానీ ప్యాకెట్ల అమ్మకాల ద్వారా ఆలయానికి కోటి రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, ఉచిత వైద్య శిబిరాలకు వినియోగిస్తున్నారు. గతంలో అరకిలో రూ.30కు అమ్మేవారు, ఇప్పుడు రూ.75కు పెంచారు. మొత్తం మీద బలభద్రపురంలోని సాయిబాబా ఆలయం బిర్యానీ ప్యాకెట్ల ప్రసాదంతో ఫేమస్ అయ్యింది.సాధారణంగా ఆలయాల్లో లడ్డూ, పులిహోర, పొంగలి, దద్దోజనం వంటి ప్రసాదాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఓ ఆలయంలో మాత్రం బిర్యానీ ప్యాకెట్లు ప్రసాదంగా భక్తులకు విక్రయిస్తారు. బిర్యానీ ప్రసాదం ఏంటని ఆశ్చర్యపోతున్నారా.. అది రెడీ టూ కుక్ బిర్యానీ ప్యాకెట్. తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలోని సాయిబాబా ఆలయంలో ఇలా బిర్యానీని ప్రసాదంగా ఇస్తున్నారు. ఈ బిర్యానీ ప్యాకెట్‌లో బాస్మతీబియ్యం, మసాలాదినుసులూ కలిపేసి ఉంటాయి. వేడి నీళ్లలో ఆ ప్యాకెట్‌లోని బియ్యం వేసి ఉడికిస్తే చాలు మంచి వెజ్ బిర్యానీ ఘుమఘుమలాడుతూ రెడీ అవుతుంది. ఈ ఆలయంలో బిర్యానీకి డిమాంగ్ బాగా పెరిగిందట. అలాగే ఈ ఆలయాన్ని ఆంధ్ర శిర్డీగా పిలుస్తున్నారట. సాయిబాబా ఆలయంలో బిర్యానీలు విక్రయించి సోమవారం నాటికి సరిగా రూ.కోటి పైనే ఆదాయం సమకూరిందని చెబుతున్నారు. దాదాపు 18 ఏళ్లకు ఈ ఆదాయం వచ్చిందట. ఈ ఆలయంలో 2007 సెప్టెంబర్ 20న రోజుకు 13 బిర్యానీ పొట్లాలు తయారు చేసి విక్రయాలు ప్రారంభించారు. వారానికి ఒకసారి 500 ప్యాకెట్లు తయారు చేసి విక్రయిస్తున్నారు. గతంలో అరకిలో బిర్యానీ ప్యాకెట్ రూ.30కు విక్రయించగా.. ఇప్పుడు రూ.75కు పెంచారు. బలభద్రపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ బిర్యానీ ఫేమస్ అయ్యింది. ఏదైనా శుభకార్యాలు జరిగితే అతిథులకు ఈ బిర్యానీ ప్యాకెట్ట్ అందిస్తున్నారట.సాయిబాబా ఆలయానికి వచ్చే ఆదాయం, ఈ బిర్యానీ ప్యాకెట్లు విక్రయించగా వచ్చిన డబ్బులతో ప్రతి గురువారం భక్తులకు భోజనం, ఉచిత వైద్య శిబిరాలు, ఆలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు. బాబా పారాయణంలో పంత్ రాసిన బాబా బిర్యానీ వండి భక్తులకు పెట్టేవారని ప్రస్తావించారని బలభద్రపురానికి సబ్బెళ్ల ఈశ్వరనారాయణ రెడ్డి గుర్తు చేశారట. అప్పుడు ఆలయంలో కూడా బిర్యానీని భక్తులకు ప్రసాదంగా పెట్టాలని ఆయన కోరారట.. ఆలయ కమిటీ కూడా వెంటనే సానుకూలంగా స్పందించడంతో బిర్యానీ ప్రసాదం అందుబాటులోకి వచ్చింది. పదేళ్లలో నాలుగు లక్షల బిర్యానీ ప్యాకెట్లు అమ్మితే దాదాపు రూ.కోటి వరకు ఆదాయం వచ్చిందని చెబుతున్నారు. ఈ డబ్బులతో ఆలయ నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చారు. వైద్య శిబిరాలు, పేదలకు ఉచిత వైద్యం వంటి కార్యక్రమాల్ని చేపడుతున్నారు.

## ఏపీకి కేంద్రం శుభవార్త.. రూ. 765 కోట్ల పెట్టుబడి.. యువతకు ఉద్యోగాలు..

అమరావతి : ఏపీకి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంపోనెంట్ పథకం కింద.. రూ. 5,532 కోట్లతో చేపట్టే ఏడు యూనిట్లలో.. ఒక యూనిట్ ఏపీకి రానున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సైర్మా కంపెనీ ఏపీలో రూ.765 కోట్లతో మల్టీ లేయర్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని కేంద్రం తెలిపింది. మిగతా యూనిట్లు తమిళనాడు, మధ్యప్రదేశ్‌లో నెలకొల్పనున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంపోనెంట్ పథకం కింద చేపట్టే ఏడు ప్రాజెక్టులో ఒకటి ఏపీలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడు ప్రాజెక్టులను మూడు రాష్ట్రాల్లో రూ. 5,532 కోట్లతో కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ ఆమోదముద్ర వేసిందని.. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఏడు ప్రాజెక్టుల్లో మొత్తం రూ.36,559 కోట్ల విలువైన ఉత్పత్తులు తయారు అవుతాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల 5,195 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని.. పరోక్షంగా అనేక మంది ఉపాధి పొందుతారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో సైర్మా స్ట్రాటెజిక్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ రూ.765 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. మల్టీ లేయర్ ప్రింటెండ్ సర్క్యూట్ బోర్డు తయారుచేసే యూనిట్ ఏర్పాటు చేయనుందని చెప్పారు. ఈ పరిశ్రమలో మొత్తం రూ.6,933 కోట్ల విలువైన ఉత్పత్తులు తయారుకానున్నాయి. ప్రత్యక్షంగా 955మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నట్లు అంచనాలు ఉన్నాయి. కాగా, ఏపీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ఇటీవల రియలన్స్ సంస్థ ముందుకు వచ్చింది.ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంపోనెంట్ పథకం కింద దేశంలో యూనిట్ల ఏర్పాటు చేయడానికి.. మొత్తం 249 అప్లికేషన్లు వచ్చినట్లు మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. దాదాపు రూ.1.15 లక్షల కోట్లు పెట్టుబడితో.. రూ.10.34 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులు తయారు చేయడానికి ఈ కంపెనీలు ముందుకు వచ్చినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం చేసే విధానాలపై కాన్ఫిడెన్స్‌కు ఇది నిదర్శనం అని మంత్రి అన్నారు. ఎలక్ట్రానిక్ తయారీ చైన్‌లను దేశీయంగా అభివృద్ధి చేసుకోవడం ఎంత అవసరమో.. కంపెనీల ఉత్సాహమే చెబుతోందన్నారు.ఈ మొత్తం పెట్టుబడుల వల్ల దాదాపు 1.42 లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. అయితే అందులో ప్రస్తుతానికి రూ.5,500 కోట్ల పెట్టుబడులకు మాత్రమే ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.సైర్మా కాకుండా.. కేనెస్ సర్క్యూట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ తమిళనాడులో నాలుగు యూనిట్లు ఏర్పాటు చేయనుంది. ఇక అస్సెంట్ సర్క్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నెలకొల్పనున్న మరో యూనిట్‌తో కలిపి మొత్తం రూ.4,271 కోట్ల పెట్టుబడితో 5 యూనిట్లు తమిళనాడులో ఏర్పాటు కానున్నాయి. ఇక ఏడో యూనిట్‌ను మధ్యప్రదేశ్‌లో.. ఎస్ఆర్ఎఫ్ లిమిటెడ్ అనే మరో సంస్థ రూ.496 కోట్లతో ఏర్పాటు చేయనుంది. కాగా, ఈ యూనిట్ల ద్వారా దేశీయంగా కాపర్‌క్లాడ్ లామినేట్ 100 శాతం, పీసీబీకి 20 శాతం, కెమెరా మాడ్యూల్స్‌లో ఉన్న 15 శాతం డిమాండ్‌ను అందుకోవచ్చని అశ్వినీవైష్ణవ్ వివరించారు.

## ఏపీలో ఆల్-ఇన్-వన్ యాప్.. టీవీ, ఫ్రిజ్ కరెంటు బిల్లు ఎంతొస్తుందో తెలుసుకోవచ్చు..




అమరావతి : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం సులభం కానుంది. అంతేకాకుండా.. ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎంత కరెంటు ఉపయోగిస్తున్నాయో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులతో నేరుగా సంప్రదించే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారు. కాగా ఇటీవల, విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అధికారులను హెచ్చరించారు.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ (%్చూ్రూాణజూ%) యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో.. ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలిస్తారు. అనంతరం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారు.

టీవీ, ఫ్రిజ్ ఎంత కరెంట్ వాడాయో తెలుసుకోవచ్చు..!

ఈ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించొచ్చు. బిల్‌పే అనే ఆప్షన్ ద్వారా సర్వీసు నంబరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే.. వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు ప్రత్యక్షమవుతాయి. అనంతరం పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇక కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్ కూడా చేసుకోవచ్చు. అందుకోసం అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును అధికారులు పరిశీలించి కొత్త కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. కాగా, ఇంట్లో ఏయే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నాయో.. ఈ యాప్‌లో ఉన్న ఎనర్జీ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు మీటరు రీడింగ్ వివరాలు ఎంటర్ చేస్తే.. ఆ సమాచారం కనిపిస్తుంది. అంతేకాకుండా, కరెంట్ ఆదా చేయడానికి కూడా ఈ యాప్‌లో సలహాలు, సూచనలు ఉంటాయి. విద్యుత్ అధికారుతో కూడా నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది.

కస్టమర్ కేర్ సేవలు..


ఈ సూపర్ యాప్ ద్వారా కస్టమర్ సేవలు కూడా అందిస్తోంది ఏపీఎస్పీడీసీఎల్. వినియోగదారులు తమ సమస్యలను ఈ యాప్‌లో పొందుపరచొచ్చు. విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వొచ్చు. సంతృప్తి లేదా అసంతృప్తి తెలియజేయొచ్చు. వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు ఈ యాప్‌లో ఉంటాయి. వారికి ఫోన్ చేసి సందేహాలు అడిగి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు కూడా యాప్‌లో ఉంటాయి.

విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహించొద్దు..

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించాలని ఇటీవల ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్టోబర్ 22న ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరా, లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేయడానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని శివ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు, టెన్త్ నుంచి పీజీ వరకు చదివిన వారికి ఛాన్స్..

అమరావతి :నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'కౌశలం' సర్వే చేపట్టింది. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన 27.92 లక్షల మంది వివరాలు సేకరించారు. అర్హత పరీక్షలు వచ్చే వారం నుంచి ప్రారంభమవుతాయి. ఈ సర్వే ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం. అక్టోబర్ 16, 2025 లోపు సర్వే పూర్తి చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగు యువత కోసం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన యువతకు ఉపాధి కల్పించేందుకు 'కౌశలం' సర్వే చేపట్టింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. యువత విద్యార్హతలు, అదనపు అర్హతలకు సంబంధించిన వివరాలు పొందుపరిచారు. యువతకు వారి అర్హతలకు తగ్గట్టుగా నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు కల్పించేందుకు అధికారులు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ ఆలోచన ప్రకారం, అర్హులైన యువతకు సాంకేతిక శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం. జాతీయ, అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన ఉద్యోగులను అందించడానికి, నిరుద్యోగ యువతకు, కంపెనీలకు మధ్య ప్రభుత్వం వారధిగా నిలుస్తోంది. కంప్యూటర్, ల్యాప్‌టాప్, చరవాణి (మొబైల్ ఫోన్) ద్వారా ఇంట్లోనే ఉంటూ ఉద్యోగాలు చేసుకునే సౌలభ్యం కూడా కల్పిస్తున్నారు.తాజాగా కౌశలం సర్వేపై అప్డేట్ వచ్చింది. గ్రామ వార్డు సచివాలయం (%+ాఔా%) ద్వారా %ు×%, డిప్లొమా, డిగ్రీ, ఆపైన అర్హతలు కలిగిన మొత్తం 27.92 లక్షల మంది వ్యక్తుల డేటా క్వాలిఫికేషన్‌లు, పాసైన సంవత్సరం, మొబైల్ నంబర్, ఇమెయిల్ అడ్రస్ వంటి వివరాలను ధృవీకరించడానికి (%ఝశ్రీఅఝ్‌వ%) పంపించారు. అయితే ఇప్పటివరకు ధృవీకరించబడిన (%ఝశ్రీఅఝ్‌వం%) వ్యక్తుల సంఖ్య 16.46 లక్షలు. మరణించిన, ఆసక్తి లేని ఆప్షన్లు ఎనేబుల్ చేస్తారు. అయితే ఫంక్షనరీలు తప్పనిసరిగా ఆ కుటుంబంలోని ఏదైనా సభ్యుడి నుంచి %వఖ్జ% తీసుకోవాల్సి ఉంటుంది. వెబ్ కెమెరాలు, మైక్‌తో కూడిన హెడ్‌ఫోన్‌లను మున్సిపల్ కమిషనర్లు / ఎంపీడీవోలకు ఇప్పటికే సరఫరా చేశారు. పరికరాల పనితీరును వారు తప్పనిసరిగా తనిఖీ చేస్తున్నారు.వచ్చే వారం నుంచి కౌశలం అభ్యర్థులకు అర్హత పరీక్షలు (%ుఝశ్రీఅటఎఅఅస్త్ర జుఇఝఎఅఅఖ్‌అశీఅం%) షెడ్యూల్ చేయనున్నారు. ఈ పరీక్షలలో అర్హత సాధించిన వ్యక్తుల డేటాను ఉద్యోగాల కోసం కంపెనీలకు అందిస్తారు. ఈ సర్వేను అక్టోబర్ 16, 2025 లోపు పూర్తి చేయనున్నారు. మిగిలిన 11.46 లక్షల మంది వ్యక్తులకు సంబంధించిన







సర్వేను అక్టోబర్ 16, 2025 లోపు ఎటువంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయనున్నారు. చదువుకున్నా ఉద్యోగాలు లేని యువతకు అండగా నిలిచేందుకు 'కౌశలం' సర్వే చేశారు. కంప్యూటర్, మొబైల్ వంటి సాధనాలతో వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగాలు కల్పించడం, వారి విద్యార్హతలకు తగిన వేతనంతో కూడిన ఉపాధి చూపడం ఈ లక్ష్యం. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యువతను తీర్చిదిద్దడంతో పాటు, వారిలో వృత్తి నైపుణ్యాలను పెంచి ఆర్థికంగా చేయూతనిస్తుంది. మొత్తం మీద కౌశలం ద్వారా నిరుద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయి.

## మున్సిపల్ కార్మికులకు గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరికి రూ.4 లక్షల వరకు ఇస్తారు, ఎన్నో ప్రయోజనాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ ఒప్పంద, పొరుగు సేవల కార్మికులకు శుభవార్త అందించింది. యాక్సిస్ బ్యాంకుతో ఎంవోయూ కుదుర్చుకుని, వారికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించింది. సహజ మరణానికి రూ.4 లక్షలు, ప్రమాద మరణానికి రూ.20 లక్షలు, విమాన ప్రమాదంలో రూ.కోటి పరిహారం, పిల్లల చదువులకు రూ.8 లక్షలు, రూ.4 లక్షల వరకు రుణ సదుపాయం వంటివి కల్పించారు. ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆప్కాస్ పరిధిలోని మున్సిపల్ (పురపాలక) ఒప్పంద, పొరుగు సేవల కార్మికులకు తీపికబురు చెప్పింది. వారికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు యాక్సిస్ బ్యాంకుతో కలిసి పురపాలకశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ మేరకు వివిధ బ్యాంకుల్లో జీతభత్యాలు ఉన్న బ్యాంక్ అకౌంట్‌లను యాక్సిస్ బ్యాంకు పరిధిలోకి మార్చారు. ఈ మేరకు విజయనగరం, బొబ్బిలి, రాజాం, నెల్లిమర్లలో కార్మికులకు మేలు జరుగుతుందని చెబుతున్నారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ, సాలూరు, పార్వతీపురం మున్సిపాలిటీల్లో కార్మికులకు మేలు జరగనుందని చెబుతున్నారు. మున్సిపల్‌శాఖ, యాక్సిస్ బ్యాంకు మధ్య జరిగిన ఎంవోయూలో భాగంగా కార్మికులకు ఎన్నో ప్రయోజనాలు దక్కనున్నాయి. దురదృష్టవశాత్తూ కార్మికులు, ఉద్యోగులు చనిపోతే (సహజ మరణం) మున్సిపాలిటీ రూ.2లక్షలు ఇస్తుంది.. అయితే బ్యాంకు మరో రూ.2లక్షలు ఇస్తుంది.. అంటే మొత్తం రూ.4లక్షలు పరిహారం అందిస్తారు. ఉద్యోగులు చనిపోతే.. వారి పిల్లల చదవుకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఇద్దరికి రూ.8 లక్షలు బ్యాంక్ సమకూరుస్తుంది. ఒకవేళ ఉద్యోగి ప్రమాదవశాత్తూ చనిపోతే.. వారికి రూ.20 లక్షలు పరిహారం అందజేస్తారు. అదే ఉద్యోగి విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే రూ.కోటి ఇస్తారు. అలాగే ఉద్యోగులకు రూ.4 లక్షల వరకు రుణ సదుపాయం కూడా అందిస్తారు.ఈ మేరకు మున్సిపల్ కార్యాలయాల్లో కార్మికులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. విజయనగరం జిల్లా రాజాం మున్సిపాలిటీలో మొత్తం 111 మంది ఉంటే.. 110 మంది యాక్సిస్ బ్యాంకుకు వారి అకౌంట్‌లను మార్చారు. ఓ కార్మికుడికి టెక్నికల్ సమస్యతో అకౌంట్ మార్చలేదు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో కూడా దాదాపు 80 శాతం వరకు మార్చేశారు. వీరికి ఈ నెల జీతాలు కూడాఈ బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనున్నారు. అంతేకాదు ప్రతి నెలా మూడో తేదీలోపు కార్మికులు, ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నారు. కార్మికులకు అవసరమైన ప్రయోజనాలన్నీ వర్తింపజేస్తామని చెబుతున్నారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం కార్మికుల కోసం బ్యాంక్‌తో కలిసి ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# DMK, TMC, CPM Call EC's Voter Revision A BJP Plot, Vows to Fight SIR



The opposition-rules states like West Bengal, Tamil Nadu, and Kerala have strongly objected to the Election Commission's (EC) announcement of a Special Intensive Revision (SIR) of electoral rolls in their states, which are all slated for elections next year.The DMK-led government in Tamil Nadu was the first to react, branding the move as a "conspiracy" to erode voting rights and swiftly convening an all-party meeting for November 2 to strategize. The DMK alliance, joined by other opposition groups, accused the central government of attempting to "discredit and dismantle democracy."They argued that conducting such a massive exercise during the North-East monsoon season (November-December) would be impractical and rushed, especially with the Assembly polls approaching in April. The parties also cited allegations that a similar SIR exercise in Bihar had unfairly "targeted Muslims, Scheduled Castes, and women," vowing to jointly resist any such attempt in Tamil Nadu.The ruling TMC in West Bengal and the CPI(M) government in Kerala echoed this criticism. Senior TMC leader Derek O'Brien called the Bihar exercise a "dress rehearsal," claiming West Bengal was the "main target" and asserting that the people would soon silence the "extremely compromised" EC.CPI(M) General Secretary M. A. Baby labelled the EC's decision "arbitrary" and "unilateral," highlighting the EC's contempt for democratic norms by proceeding despite the Supreme Court hearing challenges to the Bihar SIR. He noted that the Kerala Assembly had unanimously opposed such a revision so close to both local and state elections, concluding that the EC's lack of transparency validates suspicions that it is acting at the "behest of the ruling party" to manipulate voter lists.eanwhile, Chief Election Commissioner Gyanesh Kumar announced that the second phase of the SIR would cover 12 states and Union Territories including Tamil Nadu, Kerala, and West Bengal. He clarified that the revision, the ninth since Independence, aims to ensure that "no eligible elector is left out and no ineligible elector is included."The second phase is set to cover 51 crore voters, with the enumeration starting on November 4, draft rolls released on December 9, and the final rolls published on February 7. Kumar also pointed out that the first phase in Bihar was completed with "zero appeals," where the final list of 7.42 crore voters was published on September 30.

# The Origin and Political Weight of 'Jungle Raj' in Bihar Politics



As Bihar gears up for the 2025 Assembly elections, the phrase 'jungle raj' has once again become central to the political narrative. Prime Minister Narendra Modi and Home Minister Amit Shah have invoked it repeatedly in their campaign speeches, using it to criticise the 15-year rule of Lalu Prasad Yadav and Rabri Devi.At a recent rally in Samastipur, PM Modi declared, "Phir ek baar, NDA sarkar; phir ek baar sushasan sarkar; jungle raj waalon ko door rakhega Bihar," framing the election as a choice between good governance and a return to disorder. The term 'jungle raj' was first used by the Patna High Court in August 1997. During a hearing on civic issues, Justices V.P. Singh and Dhara mpal Sinha remarked that Patna's post-monsoon drainage and sanitation failures made the city appe ar "worse than jungle raj."The phrase quickly caught on in public and political discourse as a critique of administrative breakdown and rising crime during Lalu Prasad's tenure as Chief Minister.Ahead of the 2000 Assembly elections, Lalu Prasad turned the 'jungle raj' accusation on its head. He argued that his opponents used the term because his government empowered lower castes and the poor.In his speeches, Lalu framed the criticism as an attack on social justice, suggesting that elites and upper castes were uncomfortable with power shifting to historically marginalised groups. This counter-narrative resonated with many voters, helping the RJD remain politically strong.Journalist Sankar shan Thakur, in his book The Brothers Bihari, notes that Lalu's messaging transformed 'jungle raj' into a symbol of empowerment rather than failure for a section of society.Despite its roots in the 1990s, 'jungle raj' remains a powerful political weapon. The period is still associated with high crime rates, kidnappings for ransom, and caste-based violence. Critics say it reflected weak law enforcement, while supporters view it as a time of social change and caste assertion.Tejashwi Yadav, who now leads the RJD, continues to face questions about this legacy. He was only 16 when the RJD lost power in 2005, but political opponents often warn that an RJD comeback would mean a "return to jungle raj."The phrase 'jungle raj'-popularised by BJP leader Sushil Kumar Modi-has evolved from a judicial remark into a rhetorical tool that defines Bihar's political fault lines.As the 2025 elections approach, the debate around the term once again captures the state's complex intersection of governance, caste politics, and public perception.

# Delhi Weather Report: IMD Predicts Rain On Tuesday; Air Quality Remains 'Very Poor'



The air quality in Delhi remained poor on Monday, with a thick haze covering the city and reducing visibility. The Central Pollution Control Board (CPCB) reported that the 24-hour average Air Quality Index (AQI) was 301 by 4 pm, indicating 'very poor' conditions. According to the India Meteorological Department (IMD), Delhi experienced a maximum temperature of 29.5 degrees Celsius, which is slightly above normal. The minimum temperature was recorded at 17.3 degrees Celsius. Humidity levels varied between 94% and 58% throughout the day.Anand Vihar was identified as the most polluted area with an AQI of 395, followed by Wazirpur at 385. By 6 pm, data from the CPCB's Sameer app showed that 22 out of 38 monitoring stations in Delhi recorded 'very poor' air quality levels. However, no station reported pollution levels as 'severe'.The Indian Institute of Tropical Meteorology's Decision Support System for Air Quality Management highlighted various pollution sources. Transport contributed to 13.7% of Delhi's pollution, while nearby NCR regions like Ghaziabad added 10.6%, Meerut contributed 4.8%, and local emissions accounted for 3.6%. Other sources made up nearly 20% of the pollution. The IMD has forecast partly cloudy skies for Tuesday with mist or haze expected in the morning and a chance of very light rain or drizzle in some areas. Temperatures are predicted to be around a maximum of 29 degrees Celsius and a minimum of 18 degrees Celsius.Health experts have advised residents to reduce outdoor activities during peak pollution times, particularly early morning and late evening. Dr Hinal Shah from Agilus Diagnostics stated, "Winter air becomes denser, trapping pollutants that irritate the respiratory tract and worsen conditions like asthma and allergies." He suggested using N95 masks and HEPA air purifiers to mitigate health risks.Satellite data from October 26 revealed stubble-burning incidents contributing to pollution levels: Punjab had 122 cases, Haryana had eight, and Uttar Pradesh reported 186 incidents.The ongoing air quality issues highlight the need for effective measures to combat pollution in Delhi and surrounding areas. With various factors contributing to the city's deteriorating air quality, addressing these challenges remains crucial for improving public health and environmental conditions.

# Vijay Meets Karur Victims To Apologise, Hands Over Money!

Tamil superstar Thalapathy Vijay has been facing a lot of public backlash after the horrifying Karur stampede. As many as 41 people lost their lives in this incident and there has been a lot of negative comb complaining that has been running against Vijay on the ground in Tamil Nadu.Now the situation is getting that much more deescalated as Vijay himself has gotten into action and clearing the abnormalities.The latest updates are suggesting that Vijay has met with the family members of the victims at a private resort in Mahabalipuram today and spend some time with them. He took the occasion to apologise to the family members who had lost their loved ones in the Karur incident.Vijay and his party had already transferred a financial compensation of ?20 Lakh per family to each of the victims. Today, he again communicated that he would be donating a sum of ?5000 per month, each of the victims starting from now on.Apparently, Vijay took the occasion to apologise to the family members and expressed his deepest sympathies with the victims. On top of that, Vijay reportedly handed over financial compensation money to the injured victims as well today.It is evident that Vijay has taken this incident very close to his heart, and he wishes to stand with the family members of the victims through thick and thin, considering the gravity of the situation.



# "Everything Is True": Man Who Assassinated Shinzo Abe Pleads Guilty in Japan After Three Years



In a major development in one of Japan's most shocking crimes, the man accused of assassinating former Prime Minister Shinzo Abe has pleaded guilty. Three years after the tragic shooting that stunned the world, 45-year-old Tetsuya Yamagami confessed to killing Japan's longest-serving leader during a campaign event in 2022.Appearing before a Japanese court on Tuesday, Yamagami admitted to the charges of murder and violation of arms control laws. During the proceedings, he calmly stated, "Everything is true," confirming his role in the assassination.The former prime minister was fatally shot on July 8, 2022, while delivering a campaign speech in Nara, a city in western Japan. The attack, which occurred in broad daylight, left the nation in disbelief and prompted a reevaluation of political security in one of the world's safest countries.Abe was speaking near a train station when Yamagami, standing behind him, fired two shots using a homemade firearm. The second shot struck Abe, causing fatal injuries. Despite being airlifted to a hospital, the 67-year-old former leader was pronounced dead shortly after.Yamagami was immediately subdued by security officers at the scene and taken into custody. Authorities later discovered several improvised weapons at his residence, raising concerns over lax gun laws and the spread of online instructions for building firearms.Investigators revealed that Yamagami's motive stemmed from a grudge against the Unification Church, a religious organization he accused of causing his family's financial ruin. He believed Abe was associated with the group because of the former leader's past public support for it.Yamagami reportedly told police that his mother's large donations to the church had driven his family into bankruptcy, fueling resentment that ultimately led to his violent act. His trial has reignited debates in Japan about the influence of religious groups and the emotional toll of financial exploitation.The guilty plea marks a pivotal moment in a case that has haunted Japan since 2022. Abe's death not only ended the life of a major political figure but also reshaped public discussions about national security, political transparency, and the regulation of religious organizations.As the trial continues, the nation watches closely, hoping for closure in a tragedy that altered the course of modern Japanese politics.

# Beware AP: Cyclone Montha Is Coming!



Andhra Pradesh is preparing for impact of the impending Montha Cyclone, which is threatening to be one of the worst natural disasters in recent times. The government of Andhra Pradesh under the leadership of Chandrababu Naidu is actively preparing for the same.However, it is now being established that the cyclone is going to be a pretty significant one, and the people in the state are notified to be more vigilant and aware of the situation.In this context, Prime Minister of India Narendra Modi spoke with chief minister Chandrababu earlier and got exclusive feedback on the rescue operations that are happening on the ground.Subsequently, Chandra Babu conducted a review from the RTGS Centre in the Secretariat. The Montha cyclone is currently centred 680 km away from Kakinada. It is approaching the coast at a speed of 16 kmph and is expected to make landfall tomorrow.Due to this impact, there is a possibility of heavy rainfall in Krishna, Guntur, Bapatla, NTR, Palnadu, and West Godavari districts today and tomorrow, so the CM directed the officials to remain vigilant.The larger section of the population in the coastal region of Andhra Pradesh are notified to be more careful and alert to the situation as things could deteriorate sooner than later.

# Texas Man Protests Against Hinduphobia After Diwali: What's Happening?

The amount of negative criticism on the Hindu community in the United States has been on a rise in the recent past in view of the unfortunate incidents that have been happening. Here we have another one such incident that happened in Dallas.In a shocking incident in Irving, Texas, a group of masked men sparked outrage after displaying banners with Hinduphobic messages targeting Hindu deities and festivals.The signs carried hateful slogans such as Reject foreign demons, Don't India my Texas, and Deport H-1B scammers, while depicting Hindu gods like Vishnu and Ganesha as demons.The offensive act was reported by the X account Take Action Texas which had previously posted derogatory remarks against the Hindu community, calling Diwali a celebration of the demonic and labeling Hindu practices as demon worship.The incident quickly drew condemnation from several community groups and social media users. The Coalition of Hindus of North America strongly denounced the act, urging authorities to take immediate action against those responsible and ensure the safety of Hindus in Texas.They emphasized that such targeted hate undermines religious harmony and creates fear among minority communities.This is not an isolated case, as similar acts of discrimination and bigotry against people of Indian origin have been reported in countries like the United States, Canada, Australia, and Ireland. The Texas episode highlights the growing need for stronger measures against hate speech and religious intolerance to maintain peace and respect among diverse communities.




# Cab Driver To $2 M, Indian Immigrant's Journey In US!



The Indian immigration population in the United States is regarded for their conventional low paying jobs. But here's the story of an immigrant who rose from rags to riches and his inspirational journey through the same.Money Singh, an Indian immigrant from Punjab, moved to the United States in 2006 at the age of 19 with humble beginnings as a cab dispatcher earning six dollars an hour.Determined to build a better life, he worked tirelessly, eventually buying a few taxis and learning the nuances of the transport business. Years later, his entrepreneurial drive led him to create two successful ventures ATCS Platform Solutions, a marketing and advertising firm for drivers, and Dandies Barbershop & Beard Stylist in California.Together, his businesses now generate over two million dollars annually. Singh's journey was far from easy as he faced long delays in obtaining business permits, survived on minimal expenses, and even went into debt during the pandemic to keep his ventures alive.Singh, who continues to work 15 to 16 hours daily, believes true success comes from resilience and smart risk-taking. His story is an inspiring example of how discipline, innovation, and unwavering focus can transform small beginnings into multi-million-dollar success proving that the American Dream is still alive for those willing to put in the effort.From a cab driver to a man who earns $2M, Singh has scripted a historic comeback for the ages.







# విరాట్ కోహ్లీకి అదే ఫైనల్ ఛాప్టర్..!




ఆస్ట్రేలియాతో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ లో జరిగిన చివరిదైన మూడో వన్డే టీమిండియా మాజీ కేప్టెన్ రోహిత్ శర్మ, టాప్ ఆర్డర్ బ్యాటర్ విరాట్ కోహ్లీల అభిమానులకు ఊపునిచ్చింది. డాషింగ్ ఓపెనర్ రోహిత్ శర్మ సెంచరీతో కదం తొక్కాడీ మ్యాచ్ లో. 125 బంతుల్లో మూడు భారీ సిక్సర్లు, 13 బుల్లెట్ల వంటి ఫోర్లతో 121 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. తొలి రెండు వన్డేల్లో డకౌట్ అయిన విరాట్ కోహ్లీ ఈ గేమ్ లో తనదైన స్టైల్ లో రెచ్చిపోయాడు. 81 బంతుల్లో ఏడు ఫోర్లతో 74 పరుగులు చేశాడు.ఆస్ట్రేలియాపై 2,500 అంతకుమించి పరుగులు కొట్టిన రెండో బ్యాటర్ అతనొక్కడే. ప్రస్తుతం ఈ రికార్డు శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కార పేరు మీద ఉంది. ఈ ఇన్నింగ్ తో వారిద్దరూ కమ్ బ్యాక్ అయినట్టే. 2027 ఐసీసీ వరల్డ్ కప్ కోసం జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నట్టే. ఈ మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ లో ఓ హాఫ్ సెంచరీ, సెంచరీ చేశాడు రోహిత్ శర్మ. తొలి మ్యాచ్ లో ఎనిమిది పరుగులతో సరిపెట్టుకున్నప్పటికీ.. ఆ తర్వాతి రెండు గేమ్ లల్లో విజృంభించాడు. 73, 121 పరుగులు కొట్టాడు.ఫలితంగా తమ వన్డే ఇంటర్నేషనల్స్ కేరీర్ ను మరో రెండు సంవత్సరాల వరకు పొడిగించుకున్నట్టయింది. ఇదే విషయాన్ని దక్షిణాఫ్రికా లెజెండరీ ప్లేయర్, కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కొలీగ్.. ఏబీ డివిలియర్స్ సైతం వెల్లడించాడు. ఐసీసీ వరల్డ్ కప్ 2027ను ఆడుకుండా వీరిద్దరినీ అడ్డుకునే వాళ్లెవరూ ఉండబోరని తేల్చి చెప్పాడు. వీరిద్దరి దూకుడు.. కేరీర్ తొలి రోజులను గుర్తుకు తెచ్చిందని, అప్పట్లో ఎలా ఆడేవాళ్లో.. ఇప్పుడూ అదే విధంగా ఆడుతున్నారని అన్నాడు.విరాట్ కోహ్లీ 2027 ప్రపంచకప్ వరకు అద్భుతమైన క్రికెట్ ఆడతాడని, యువ ఆటగాళ్లకు కోహ్లీ మార్గదర్శకుడిగా, స్ఫూర్తిప్రదాతగా కీలక పాత్ర పోషిస్తాడని డివిలియర్స్ చెప్పాడు. తన దూకుడుతో కోహ్లీ క్రికెట్ ను శాశ్వతంగా మార్చివేశాడని, ఇందుకు అతన్ని అభినందించాలని, కెరీర్ చివరి దశలో కూడా అదే స్థాయిలో ఆడుతున్నాడని, ఇంకో అయిదేళ్లు ఆడాలనుకుంటే.. తప్పనిసరిగా అంగీకరి ంచాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు.తనకు తెలిసినంత వరకు 2027 వరల్డ్ కప్ తో కోహ్లీ చాప్టర్ ముగియడానికే ఎక్కువగా అవకాశం ఉందని, ఆ టోర్నమెంట్ లో చివరి మ్యాచ్ ఆడిన తర్వాత క్రికెట్ కు వీడ్కోలు పలుకుతాడని డివిలియర్స్ చెప్పాడు. ఐపీఎల్ కు మాత్రం ఇప్పట్లో గుడ్ బై చెప్పకపోవచ్చని, మరో మూడు నుంచి అయిదేళ్లపాటు ఆడొచ్చని అన్నాడు. శారీరకంగా ఐపీఎల్ పెద్దగా శ్రమతో కూడుకున్నది కాదని విరాట్ కోహ్లీ అభిప్రాయపడుతున్నట్లు పేర్కొన్నాడు.

## ఫామ్‌ది ఏం ఉందన్నా, జట్టు గెలవడం ముఖ్యం: సూర్యకుమార్ యాదవ్

తన పేలవ ఫామ్‌పై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన వ్యక్తిగత ఫామ్ కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని తెలిపాడు. అయితే ఈ ఏడాది తాను ఆశించిన రీతిలో రాణించలేకపోయానని అంగీకరించాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ కోసం బాగా కష్టపడ్డానని, నెట్స్‌లో బాగా సన్నదమయ్యానని తెలిపాడు.ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక ఇన్నింగ్స్‌లో 75 పరుగులు చేయడం గమనార్హం. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన పేలవ ఫామ్‌పై స్పందించాడు.'ఫామ్‌లోకి రావడానికి నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కూడా బాగానే హార్డ్ వర్క్ చేశాను. ఈ సిరీస్ కోసం ఇక్కడికివచ్చే ముందు భారత్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. ఇక్కడ కూడా నెట్స్‌లో తీవ్రంగా కష్టపడ్డాను. ఈ సిరీస్‌లో మెరుగ్గా రాణిస్తానని ఆశిస్తున్నా. పరుగులది ఏం ఉంది. ఈ రోజు కాకపోతే రేపు వస్తాయి. కానీ జట్టు విజయం కోసం కష్టపడటం ముఖ్యం. విభిన్నమైన పరిస్థితుల నుంచి జట్టు మీ నుంచి ఏం కోరుకుంటుందనేది కీలకం. నేను ఒక్కో మ్యాచ్‌ను లక్ష్యంగా తీసుకుంటాను. శుభారంభం దక్కితే మంచి విషయం అవుతుంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో తీవ్రంగా గాయపడిన శ్రేయస్ అయ్యర్ గురించి సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు.అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటి వరకు 85 టీ20లు ఆడిన సూర్య 37.08 సగటుతో 2670 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి. అయితే 2021-2023 మధ్యలోనే అతను మెజార్టీ పరుగులు చేయడం గమనార్హం. ఈ మధ్య కాలంలో 57 ఇన్నింగ్స్‌లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 45.55 సగటుతో 2141 పరుగులు చేశాడు. ఇందులో 4 శతకాలతో పాటు 17 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి ఆందోళన చెందడం లేదు.

# మహేష్ మరదలు కోరిక తీరేనా?



సూపర్ స్టార్ మహేష్ సతీమణీ, మరదలు శిల్పా శిరోద్కర్ సుపరిచితమే. మూడు దశాబ్దాల క్రితమే శిల్పా శిరోద్కర్ %-%బ్రహ్మ%-% అనే సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆ సినిమా గురించి అప్పట్లో పెద్దగా ఎవరికీ తెలియదు. సోషల్ మీడియా కూడా లేదు కాబట్టి శిల్పా శిరోద్కర్ పేరు పెద్దగా హైలైట్ కాలేదు. మహేష్ ని సిస్టర్ నమ్రతశిరోద్కర్ పెళ్లి చేసుకోవడం సహా కాలక్రమంలో శిల్పా శిరోద్కర్ బాగా సుపరిచితురాలు అయ్యారు. కానీ బాలీవుడ్ లో చాలా సినిమాలు చేసింది. కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. నటిగా సీనియర్ అయినా అగ్ర నటిగా మాత్రం స్థానం సంపాదించలేకపోయింది.అలా శిల్పా శిరోద్కర్ రేసులో వెనుకబడింది. ఈ మధ్య కాలంలో మళ్లీ ఆమె పేరు వైరల్ గా మారింది. సరిగ్గా ఇదే సమయంలో సుధీర్ బాబు హీరోగా నటిస్తోన్న జటాధర సినిమాలో ఓ కీలక పాత్రకు శిల్పా శిరోద్కర్ ను తీసుకోవడంతో మరింత వెలుగులోకి వచ్చింది. అయితే ఈ సినిమా తర్వాత టాలీవుడ్ లో నటిగా బిజీ అవ్వాలని శిల్పా శిరోద్కర్ ఎంతో ఆశపడుతుంది. బ్రహ్మ తర్వాత తెలుగు సినిమాలు చేయలేదని, విచిత్రంగా ఆ సినిమా విజయం సాధించినా అవకాశాలు ఎందుకు రాలేదు? అన్నది ఇప్పటికీ తనకు ఆశ్చర్యంగా అనిపిస్తుందన్నారు.చాలా కాల తర్వాత జటాధరలో అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. ఈ సినిమా తర్వాత కంటున్యూగా తెలుగు సినిమాలు చేయాలని ఉందనే ఆశని వ్యక్తం చేసారు. జటాధర తనకు మంచి కంబ్యాక్ చిత్రంగా నిలుస్తుందని ఆశాభవం వ్యక్తం చేసారు. మరి శిల్పాశిరోద్కర్ కి ఆశించిన విధంగా తెలుగులో అవకాశాలు వస్తాయా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టులు మధ్య కూడా మంచి పోటీ నెలకొంది. హీరోయిన్లే అవకాశాలు రాకపోతే క్యారెక్టర్ ఆర్టిస్టులుగా టర్నింగ్ తీసుకుంటున్నారు. చిన్న చిన్న పాత్రలైనా చేయడానికి రెడీగా ఉం టున్నారు.ఐటం భామల గానూ అలరించడానికి ఎంత మాత్రం ఆలోచించడం లేదు. మరి ఇలాంటి పోటీ నడుమ శిల్పా శిరోద్కర్ కు తెలుగులో అనుకున్న విధంగా అవకాశాలు అందుకుంటారా? లేదా? అన్నది చూడాలి. శిల్పా శిరోద్కర్ ఐదేళ్ల గ్యాప్ తర్వాత నటిస్తోన్న చిత్రమిది. 2020లో చివరిగా బాలీవుడ్ లో %-%గన్స్ ఆఫ్ బనారస్%-% లో నటించారు. ఆ తర్వాత మళ్లీ మ్యాకప్ వేసుకోలేదు. అవకాశాలు రాకపోవడంతో ఇంటికే పరిమితయ్యారు. ఈ నేపథ్యంలో తెలుగులో కంబ్యాక్ అవ్వడం విశేషం.

# ధన్య బాలకృష్ణన్ ఇంటిమేట్ సీన్స్!



ధన్య బాలకృష్ణ టాలీవుడ్ కి పరిచయం అసవరం లేని పేరు. క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్న నటి. హీరోయిన్ స్నేహితురాలి పాత్రల నుంచి మెయిన్ లీడ్ కి ప్రమోట్ అయింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్ గానూ నటించింది. వాటికంటే హీరోయిన్ ఫ్రెండ్ పాత్రలతో బాగా ఫేమస్ అయిన నటి. దాదాపు స్టార్ హీరోలందరి సినిమాల్లో అమ్మడు భాగస్వామ్యం అవుతుంది. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించింది. ధన్య క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా పరిచయమైన అమ్మడు హీరోయిన్ కటౌట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.అమ్మడు హైట్..వెయిట్ కి స్టార్ హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అవుతుంది. అయితే హీరోయిన్ గా కొన్ని అవకాశాలను తనకు తానుగానే వదులుకున్నట్లు తాజాగా తెలిపింది. గ్లామర్ రోల్స్ లో నటించకూడదని కండీషన్ పెట్టుకోవడంతో పాటు ఇంటిమేట్ సీన్స్ చేయాలని దర్శక, నిర్మాతలు కండీషన్ పెట్టడంతో హీరోయిన్ గా వచ్చిన చాలా అవకాశాలు వదులుకున్నట్లు తెలిపింది. ఆ సమయంలో ఇంటిమేట్ సీన్స్ అవసరం లేదని చెప్పి ఉంటే తాను స్టార్ హీరోయిన్ అయ్యేదాన్ని ఏమో? అంది. తాను ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి పరిశ్రమకు వచ్చానని..ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా పరిశ్రమలో ఎదిగినట్లు గుర్తు చేసుకుంది.బ్యాకప్ లేకపోతే ఇండస్ట్రీలో ఆరంభంలో ఎదుర్కోవాల్సిన అన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కున్నట్లు తెలిపింది. చిన్న పాత్రలతో మొదలైన తన ప్రయాణం కొన్ని సినిమాల్లో మెయిన్ లీడ్స్ పోషించడం వరకూ రావడం గొప్ప విషయంగా పేర్కొంది. సినిమాలంటే తొలుత తన కుటుంబ సభ్యులు నిరాకరించినా? వారిని ఒప్పించి సినిమాల్లోకి వచ్చినట్లు చెప్పుకొచ్చింది. దాదాపు 15 ఏళ్లగా ధన్య బాలకృష్ణ నటిగా కొనసాగుతుంది. సెవెన్త్ సెన్స్ సినిమాతో తమిళ్ లో ఎంట్రీ ఇచ్చింది. అందులో హీరోయిన్ స్నేహితురాలి పాత్రతో పరిచయమైంది.అందులో హీరో సూర్య కావడంతో తెలుగులోనూ గొప్ప లాంచింగ్ చిత్రంగా మిగిలిపోయింది. అటుపై తెలుగులో లవ్ ఫెయిల్యూర్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అనంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో మరింత దగ్గరైంది. ఆ మధ్య రిలీజ్ అయిన ది 100లో కీలక పాత్ర పోషించింది. ఆ పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. ఆ సినిమా యావరేజ్ గా ఆడింది. ప్రస్తుతం కృష్ణాలీలలో నటిస్తోంది. ప్రస్తుతం సెట్స్ లో ఉన్న సినిమా త్వరలో రిలీజ్ కానుంది.

# బాబి మద్యం మానేయకపోతే..!



అలవాట్లు సరిగా లేకపోతే, క్రమశిక్షణ అనేదే లేకపోతే పరిశ్రమ అస్సలు సహించదు. అలాంటి వారిని దరిదాపుల్లోకి కూడా రానివ్వరు. అది పరిశ్రమ వ్యక్తుల స్వభావం. ఈ విషయాన్ని గ్రహించలేక చతికిలబడ్డాడు బాబి అలియాస్ బాబి డియోల్. ధర్మేంద్ర వారసుడిగా అతడు పెద్ద స్థాయికి ఎదగాల్సినవాడు. కానీ అలవాట్ల కారణంగా, క్రమశిక్షణా రాహిత్యం కారణంగా, విజయాలు అందుకోలేక అతడు రేసులో వెనకబడ్డాడు.దశాబ్ధం పైగా అతడు పూర్తిగా ఇంటికే పరిమితమయ్యాడు. అదే సమయంలో మత్తుకు బానిసయ్యాడు. ఆల్కహాలిక్ గా మారాడు. ఇంట్లో భార్య ఇచ్చే డబ్బులతో జీవించానని తెలిపాడు. ఇటీవల అతడు తన తప్పులన్నిటినీ ఒప్పుకుంటున్నాడు. ఇప్పుడు కూడా తాను ఆల్కహాల్ మానేశాక సంబంధాలు మెరుగయ్యాయని అంగీకరించాడు. తన అలవాట్లలో వచ్చిన మార్పు ఈ మేలు చేసిందని అన్నాడు. ఇటీవల మద్యం మానేయడం జీవితాన్ని మార్చేసిందని అన్నాడు. కొందరికి బానిసయ్యే స్వభావం జన్యువుల్లోనే ఉంటుందని కూడా బాబి అన్నాడు. నేను తాగుడు మానేసాక మంచి వాడిని అయ్యాను. ప్రతి ఒక్కరితో నాకు సంబంధాలు మెరుగయ్యాయి అని తెలిపాడు.అలాగే బాబికి యానిమల్ పునర్జన్మనివ్వగా, ఇటీవలే ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్ నటుడిగా మంచి పేరు తెచ్చింది. ఈ సిరీస్ మేకింగ్ విషయంలో ఆర్యన్ ఖాన్ పనితనంపై బాబి ప్రశంసలు కురిపించాడు. అతడి తండ్రి సూపర్ స్టార్ అయినా కానీ, ఆ నీడ పడకుండా తనను తాను ప్రత్యేకంగా ఆవిష్కరించుకోవడానికి సాహసం చేసాడని ఆర్యన్ ని ప్రశంసించాడు. ఆర్యన్ ధైర్యానికి హ్యాట్సాఫ్ చెప్పాడు.బాబి తదుపరి కొన్ని వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. సందీప్ వంగా యానిమల్ పార్క్ చిత్రంలోను నటించాల్సి ఉంది. ఇటీవల తెలుగు, తమిళ చిత్రాలకు బాబి అధిక ప్రాధాన్యతను ఇస్తున్న సంగతి తెలిసిందే.

# క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న రష్మిక!




రష్మిక మందన్న.. నేషనల్ క్రష్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈమె ఇటీవల ది గర్ల్ ఫ్రెండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో నిర్మాత చేత రష్మిక కాదు పాన్ ఇండియా క్రష్మిక అని పిలిపించుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. తన అందం తోనే కాదు అద్భుతమైన పర్ఫామెన్స్ తో కూడా అందరిని మెప్పించింది రష్మిక. పాత్ర ఏదైనా సరే డీ గ్లామరస్ పాత్ర మొదలుకొని మహారాణి పాత్ర వరకు ఇలా ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేసి నటించడంలో ఈమె తర్వాతే ఎవరైనా.. అలా తన అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకుంటున్న ఈమె .. ఇటు సోషల్ మీడియాలో కూడా అలరిస్తూ అభిమానులకు చేరువవుతోంది.తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది రష్మిక. అందులో థామా మూవీకి సంబంధించిన బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ ధరించి కళ్ళకు మస్కారా వేసుకుంటున్నట్లు సెల్ఫీ ఫోటోలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. మరొక ఫోటోలో ది గర్ల్ ఫ్రెండ్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా చుడిదార్ లో దర్శనమిచ్చి కళ్లద్దాలు పెట్టుకొని మరీ కనిపించింది ఇంకొక ఫోటోలో కొంటెగా ఫోటోలకు ఫోజులిచ్చింది. ఇలా వరుసగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రష్మిక అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు.రష్మిక విషయానికి వస్తే.. ఛలో సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈమె ఆ తర్వాత పలు చిత్రాలలో నటించి భారీ పాపులర్ కి సొంతం చేసుకుంది..అతి తక్కువ సమయంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సరిలేరు నీకెవ్వరు సినిమాలో అవకాశానందుకొని భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈమె ఆచితూచి అడుగులు వేస్తూ పలు సక్సెస్ లను అందుకుంటోంది. ఇక గత మూడు నాలుగు సంవత్సరాలుగా పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర, థామా అంటూ వరుస సినిమాలతో భారీ బ్లాక్ బస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ మధ్యలో సల్మాన్ ఖాన్ తో సికందర్ అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా డిజాస్టర్ అయినా.. దీని ప్రభావం పెద్దగా రష్మిక కెరియర్ పై పడలేదు అని చెప్పవచ్చు.ఇప్పుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ సినిమా చేసింది. నవంబర్ 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేయగా.. అందులో రష్మిక నటనకు అభిమానులు ఫిదా అవుతున్నారు. అటు సినీ ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. దీక్షిత్ శెట్టి హీరోగా, రావు రమేష్ కీలక పాత్ర పోషించారు. ఇక భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.మొత్తానికైతే రష్మికకు మహర్దశ పట్టింది అని చెప్పడంలో సందేహం లేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM